# ప్రజాభూమి
Prajabhoomi Telugu Daily
www.prajabhoomi.com

తెలంగాణ ఎడిటర్ : విప్పల చంద్రశేఖర్ | శనివారం | 26.10.2024 | పేజీలు: 08 | నమూనా సంచిక | వెల : అముల్యం


**పోలీస్ అమరుల త్యాగాలు చిరస్మరణీయం**



3

## మూసీ పునర్జీవం చేసి తీరుతాం

పేదల విషయంలో రాజకీయాలు వద్దు
సీఎం రేవంత్ రెడ్డికి
సియోల్ టూర్ రిపోర్టు అందజేస్తాం
మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి



2

## జానీ మాస్టర్ విడుదల

- అసిస్టెంట్ లేడీ కొరియోగ్రాఫర్ ఫిర్యాదుతో పోక్సో కేసు
- గురువారం బెయిల్ మంజూరు చేసిన హైకోర్టు



2

# ఫ్యూచర్ సిటీతో బీజేపీకి వణుకు

**సీఎం రేవంత్‌రెడ్డి**

## గుజరాత్‌కు పోటీ పడతామని భయం

దక్షిణాదికి ఎన్డీయే సర్కార్ అన్యాయం చేస్తోంది
నిధులేమో నార్త్ స్టేట్స్‌కు.. రిక్తహస్తాలేమో సౌత్ స్టేట్స్‌కా?
మీరు సబర్మతి ఫ్రంట్ నిర్మిస్తరు..
కానీ మూసీ రివర్ ఫ్రంట్‌కు అడ్డుపడతరా?
మోడీవి అన్ని విభజన రాజకీయాలే.. ప్రజలు గమనిస్తున్నారు
ప్రపంచమంతా హైదరాబాద్ వైపు చూసేలా బాపూఘాట్
ఈసా, మూసా నదులు కలిసే చోట ఏర్పాటు చేస్తామని ప్రకటన
ది సదరన్ రైజింగ్ సమ్మిట్‌లో సీఎం కామెంట్స్



**ప్రజాభూమి ప్రతినిధి, హైదరాబాద్:**

కాంగ్రెస్ హయాంలో దేశాభివృద్ధి కోసం భాక్రానంగల్ నుంచి నాగార్జున సాగర్ వరకు ఎన్నో ప్రాజెక్టులు కట్టారని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పేర్కొన్నారు. అంతర్జాతీయ స్థాయిలో గాంధీ ఐడియాలజీ కేంద్రంగా హైదరాబాద్‌లోని బాపూ ఘాట్‌ను అభివృద్ధి చేస్తామన్నారు. ప్రపంచమంతా హైదరాబాద్ వైపు చూసేలా బాపూ ఘాట్‌ను తీర్చిదిద్దుతామని చెప్పారు. హైదరాబాద్‌లో ఏబీపీ సదరన్ రైజింగ్ సమ్మిట్‌ను సీఎం ప్రారంభించి మాట్లాడారు. ఈసా, మూసా నదులు కలిసే చోట బాపూ ఘాట్ ఉందన్నారు. పటేల్ విగ్రహంలా బాపూ ఘాట్‌లో గాంధీజీ విగ్రాహాన్ని ఏర్పాటు చేస్తామని తెలిపారు. మూసీ పునరుజ్జీవాన్ని, బాపూ ఘాట్ అభివృద్ధిని బీజేపీ వ్యతిరేకిస్తోందని మండిపడ్డారు. గాంధీ వారసులుగా తాము బాపూ ఘాట్‌ను అంతర్జాతీయ స్థాయిలో

మిగతా 2లో..

## నేడు మంత్రివర్గ సమావేశం

నూతన రెవెన్యూ చట్టానికి లైన్ క్లియర్ అయ్యే చాన్స్
గ్రామ రెవెన్యూ అధికారి ఉద్యోగాల్లో వీఆర్వో, వీఆర్ఏల పోస్టులు భర్తీపై నిర్ణయం!

2





## రూ. వెయ్యి కోట్ల విలువైన భూములు మాయం!

తట్టి అన్నారంలో భూముల గోల్ మాల్
ధరణి రికార్డుల్లో తారుమారు చేసి అప్పనంగా కొట్టేశారు
ఐఏఎస్ ఆమోయ్ కుమార్ పై ఈడీకి ఫిర్యాదు
మూడో రోజు ఈడీ విచారణకు హాజరైన అమోయ్


## 2019 నుంచే మూడు బ్యారేజీల్లో సమస్యలు

వరదలో కాఫర్ డ్యాం మునగడంతో ఎత్తు పెంచాం
డిజైన్ల మార్పులతో అంచనా వ్యయం పెరిగింది
కాళేశ్వరం కమిషన్ ఎదుట
విశ్రాంత ఈఎన్సీ నల్లా వెంకటేశ్వర్లు వెల్లడి



## మంత్రి కొండా సురేఖపై కోర్టు సీరియస్


భవిష్యత్‌లో ఇంకెప్పుడూ కేటీఆర్‌పై ఇలా మాట్లాడొద్దు
ఇవి సమాజంలో చెడు ప్రభావాన్ని చూపుతాయి
ఆ కామెంట్స్ పబ్లిక్ డొమైన్‌లో ఉండటానికి వీల్లేదు
సోషల్ మీడియా ప్లాట్ ఫామ్స్ నుంచి తొలగించాలని కోర్టు ఆదర్స్



2

# బెటాలియన్ కానిస్టేబుళ్లకు ఊరట

సెలవుల రద్దు నిర్ణయాన్ని నిలిపివేస్తూ ఆర్డర్స్ జారీ
కానిస్టేబుల్స్ కుటుంబాలతో చర్చించాలని నిర్ణయం


CIRCULAR MEMORANDUM

2




## 'హైడ్రా' ఆర్డినెన్స్‌పై సీఎస్‌కు నోటీసులు

- కౌంటర్ దాఖలు చేయాలని ఆదేశం
- హైడ్రాకు విస్తృత అధికారాలు కట్టబెట్టడం చట్టవిరుద్ధమంటూ హైకోర్టులో పిల్
- తదుపరి విచారణ మూడు వారాలకు వాయిదా

2



# జైలుకైనా వెళ్తాం..

## పేదల ఇళ్లు కూల్చనియ్యం

సీఎం రేవంత్ సవాల్‌ను స్వీకరిస్తున్నా
మూసీ పరివాహక ప్రాంతాల్లో ఉంటాం: కిషన్ రెడ్డి
పేద ప్రజల సంక్షేమాన్ని ఛిద్రం చేయడమే ప్రజా పరిపాలనా?
మూసీ పక్కనున్న దేవాలయాలను కూల్తే దమ్ముందా?
అప్పు తెచ్చి మూసీ పునరుజ్జీవం అవసరమా అంటూ కామెంట్స్
బీజేపీకి లాఠీ దెబ్బలు, జైలు శిక్ష కొత్తేం కాదు : బండి సంజయ్
ఇందిరా పార్క్ ధర్నా చౌక్ బీజేపీ ధర్నాలో బండి సంజయ్

2





# ఒరిజినల్ బాంబులకే భయపడలే

## గీ సుతిల్ బాంబులకు భయపడతమా?

**ప్రజాభూమి ప్రతినిధి, హైదరాబాద్:**

విద్యుత్ చార్జీలను 5 రెట్లు పెంచే ప్రతిపాదనను వ్యతిరేకిస్తున్నామని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ అన్నారు. కరెంటు చార్జీలు పెంచాలి అనే ప్రభుత్వ ప్రతిపాదనను తిరస్కరించాలని డిమాండ్ చేశారు. విద్యుత్ చార్జీల పెంపు, ఆదాయ ఆవశ్యకతపై సిరిసిల్లలో తెలంగాణ విద్యుత్ నియంత్రణ మండలి శుక్రవారం బహిరంగ విచారణ నిర్వహించింది. ఈ సందర్భంగా కేటీఆర్ తమ వాదన వినిపిస్తూ ప్రజలపై కరెంటు భారం మోపడం సరి కాదన్నారు. అన్నిరకాల పరిశ్రమలకు ఇచ్చే విద్యుత్‌ను ఒకే గాటున కట్టడం కరికాదని చెప్పారు. చార్జీల పెంపుతో కుటీర పరిశ్రమలపై



పొంగులేటి బాంబులన్నీ తుస్సులే.. ఒక్కటీ పేలదు
కేసులు పెట్టి ఏం చేయలేరు
వైఎస్, చంద్రబాబుతోనే కొట్లాడినం..
ఈ చిట్టి నాయుడు పెద్ద లెక్కనా?
మంత్రి పొంగులేటి కామెంట్స్‌పై కేటీఆర్ కౌంటర్
సీఎం బావమరిది, పొంగులేటి బాగోతాలన్నీ బయటపెడతామని కామెంట్
కరెంట్ చార్జీల పెంపును అడ్డుకుంటాం
ఛార్జీలు పెంచాలనే ప్రభుత్వం ఆలోచన దుర్మార్గమని మండిపాటు

# ఫ్యూచర్ సిటీతో బీజేపీకి వణుకు

(మొదటి పేజీ తరువాయి)

అభివృద్ధి చేసి తీరుతామని స్పష్టం చేశారు. దీన్ని బీఆర్ఎస్, బీజేపీ ఎందుకు అడ్డుకోవాలని చూస్తున్నాయి? అని సీఎం ప్రశ్నించారు. గుజరాత్ లో సబర్మతి రివర్ ఫ్రంట్ నిర్మించుకోవచ్చు కానీ తాము మూసీ పునరుజ్జీవం చేస్తామంటే మీ బీజేపీ నేతలు అడ్డుకుంటున్నారెందుకు అని నిలదీశారు. ఎందుకంటే తాము గుజరాత్‌కు పోటీ ఇవ్వబోతున్నామని, దీంతో తెలంగాణను, హైదరాబాద్‌ను ఫినిష్ చేయాలని బీజేపీ నేతలు తమ ప్రభుత్వ నిర్ణయాన్ని అడ్డుకుంటున్నారని ఆరోపించారు.

**నిధుల విషయంలో వివక్ష జరుగుతూనే ఉంది..**

దక్షిణాది రాష్ట్రాలపై కేంద్ర ప్రభుత్వం చిన్నచూపు చూస్తోందని రేవంత్ రెడ్డి ఆరోపించారు. ఫ్యూచర్ సిటీ, రీజనల్ రింగ్ రోడ్డు, రేడియల్ రాడార్, ఇరిగేషన్ ప్రాజెక్టులతో తెలంగాణ పురోగతి సాధించి గుజరాత్‌ను పోటీ ఇస్తుందనే విషయం తెలిసే మా ప్రయత్నాలను ఆపేందుకు బీజేపీ, బీఆర్ఎస్ కలిసి ప్రయత్నం చేస్తున్నాయన్నారు. బీఆర్ఎస్ వ్యతిరేకించిన మరుసటి రోజే కేంద్ర మంత్రులు కిషన్ రెడ్డి, బండి సంజయ్ ప్రభుత్వ నిర్ణయాన్ని తప్పుబడతారని ధ్వజమెత్తారు. రేవంత్ రెడ్డి ఫ్యూచర్ సిటీ నిర్మిస్తే సమస్య ఏంటని నిలదీశారు. సౌత్ స్టేట్స్‌ను ప్రధాని మోదీ అందించిన సహకారం చాలా తక్కువ అని అన్నారు. దక్షిణాది రాష్ట్రాలకు కేంద్రం పెద్దగా నిధులు ఇవ్వకపోయినా ఇక్కడి ఓట్లు కావాలని ఎలా అడుగుతారని ప్రశ్నించారు. నార్త్ స్టేట్స్ తో పోలిస్తే సౌత్ స్టేట్స్ ఎక్కువ పన్నులు చెల్లిస్తున్నా వాటిలో తిరిగి పొందేది మాత్రం చాలా తక్కువ వాటా ఉందన్నారు. కేంద్రానికి మేం ఒక్క రూపాయి పంపిస్తే తిరిగి వెనక్కి వస్తున్నవి కేవలం రూ.40 పైసలు మాత్రమేనన్నారు. అదే యూపీ నుంచి పన్నుల ద్వారా కేంద్రానికి రూపాయి వెళ్తే రూ.7, బిహార్ కు రూ.6 వెనక్కి వస్తున్నాయన్నారు. కేంద్ర ప్రభుత్వ నిర్ణయాలను దక్షిణాది రాష్ట్రాలు ఆహ్వానిస్తున్నా నిధుల విషయంలో మాత్రం వివక్ష జరుగుతూనే ఉందని విమర్శించారు. ప్రధాని మోడీ ఉత్తర భారతదేశానికి చెందిన వ్యక్తి కావడమే ఈ ప్రాంతాన్ని పట్టించుకోకపోవడానికి కారణం అని పేర్కొన్నారు. కేంద్రంలో కాంగ్రెస్ అధికారంలో ఉండగా నార్త్ వ్యక్తి ప్రధానిగా ఉండే సౌత్ వ్యక్తి రాష్ట్రపతిగా ఉండటం ఆనవాయితీగా ఉండేదన్నారు. కానీ ఆ నియమాన్ని మోదీ ప్రభుత్వం పట్టించుకోవడం లేదన్నారు.



**నేడు కేబినెట్ సమావేశం...**

నేడు తెలంగాణ కేబినెట్ సమావేశం జరగనుంది. సాయంత్రం 4 గంటలకు రాష్ట్ర సచివాలయంలోని ఆరో ఫ్లోర్'లో గల కేబినెట్ సమావేశ మందిరంలో నిర్వహించనున్నారు. ఈ భేటీలో నూతన రెవెన్యూ చట్టం రూపకల్పనకు మంత్రివర్గం ఆమోదముద్ర వేయనున్నట్లు సమాచారం. ధరణి స్థానంలో తెచ్చిన భూమాత పోర్టల్ కోసమూ ఆమోదం తెలపనున్నారని తెలుస్తోంది. మరోవైపు చెరువుల పరిరక్షణ, ప్రభుత్వ ఆస్తుల రక్షణ కోసం ఏర్పాటైన హైడ్రాకు మరిన్ని పవర్స్ కల్పించేందుకు తెచ్చిన ఆర్డినెన్స్'కి సవరణలు చేపడతారని తెలుస్తోంది. ఇదే సమయంలో గతంలో ఉన్న వీఆర్ఎస్ వ్యవస్థను తిరిగి పునరుద్ధరించేందుకు ప్రభుత్వం భావిస్తోంది. ఈ క్రమంలోనే క్యాబినెట్ లోనూ దానిపై చర్చించనున్నారు. ఈ సందర్భంగానే గ్రామానికి ఒక రెవెన్యూ అధికారిని నియమించే అవకాశం ఉంది.



# ఒరిజినల్ బాంబులకే భయపడలే

(మొదటి పేజీ తరువాయి)

భారం పడుతుందన్నారు. రాష్ట్రంలో ఉపాధి అవకాశాలు దెబ్బతింటున్నాయని తెలిపారు. అన్ని ఇండస్ట్రీలను కాపాడుకుంటేనే మనుగడ ఉంటుందని చెప్పారు. ఉచిత విద్యుత్ భారాన్ని మధ్యతరగతి, చిన్న పరిశ్రమలు, భారీ పరిశ్రమల పై వెయ్యాలని ఆలోచించడం సమంజసం కాదని చెప్పారు. బాధ్యతగల ఈఆర్‌సీ ఈ విషయంలో ప్రజలు, రాష్ట్ర సంక్షేమాన్ని దృష్టిలో పెట్టుకుని నిర్ణయం తీసుకోవాలన్నారు. విద్యుత్ సంస్థల బలోపేతం కోసం చేసే ఖర్చు భారం కాదని.. అది ప్రభుత్వ బాధ్యత అని తెలిపారు. అదనపు ఆదాయం కోసం.. 18 వేల కోట్ల అదనపు భారం మోపాలన్న కాంగ్రెస్ సర్కారు ఆలోచనే ప్రజా వ్యతిరేకమైనదని విమర్శించారు. విద్యుత్ సంస్థలు ప్రతిపాదించిన చార్జీలను నిర్ద్వంద్వంగా తిరస్కరించాలని కోరారు. వివిధ కారణాలు చెప్పి 963 కోట్లు అప్ ఛార్జీలను ప్రజలపై భారం వేయాలనుకోవటం సరికాదని హితవు పలికారు. ఈ ఆర్థిక సంవత్సరానికి కూడా తక్షణం రూ. 12 వందల కోట్లు పెంచుకోవటంతో పాటు డిస్కంలు చేసిన 9 ప్రతిపాదనలు తిరస్కరించాలని విజ్ఞప్తి చేశారు.

**ఈడీ రైడ్స్ గురించి ఏమైనా చెబుతారా?**

తెలంగాణలో సహకార విద్యుత్ సంస్థ ఒకే ఒక్కటి మన సిరిసిల్ల జిల్లాలో ఉందని అంటూ డిస్కంలతో పోలిస్తే మా సెస్ ఎంతో బెటర్ అని అన్నారు. . కాబట్టి సెస్‌ను కాపాడాలని విద్యుత్ నియంత్రణ మండలిని అభ్యర్థించారు. సెస్‌లో డిమాండ్‌కు తగ్గట్టు ఏడు హెచ్‌పీ మోటార్ల వరకు సబ్సిడీ ఇవ్వాలని కోరుతున్నానని చెప్పారు.. సెస్ కోసం వచ్చే సబ్సిడీ కోసం గ్రీన్ ఛానల్ ఏర్పాటు చేయాలని కోరారు. ,అలాగే రైతులే నడిపించే సంస్థ సెస్ అని అంటూ , పనులు లేక ఈ పది నెలల్లోనే పదిమంది నేతన్నలు ఆత్మహత్యలు చేసుకోవడం దురదృష్టకరమని అన్నారు. ఉచిత విద్యుత్ పేరుతో ఉన్న విద్యుత్‌ను ఊడగొట్టేందుకు కాంగ్రెస్ పార్టీ ప్రయత్నిస్తున్నదని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఉచిత విద్యుత్ పేరుతో ప్రజలపై మరో 12వేల కోట్ల భారం మోపేందుకే ఈ చార్జీలను పెంచుతున్నారని వివరించారు. విద్యుత్ చార్జీల పెంపును వ్యతిరేకిస్తున్నామని చెప్పారు. పది నెలల్లో ఒక వైపు కరెంటు కోతలు.. మరోవైపు చార్జీల మోతలని విమర్శించారు. ఛార్జీల పెంపును అడ్డుకుంటామని, ప్రజా పోరాటానికి వెనుకాడమన్నారు. మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డిపై కేటీఆర్ ఫైర్ అయ్యారు. దీపావళికి బాంబులు పేలతాయని ఆయన అంటున్నారని, బాంబులు అంటే ఏంటని కేటీఆర్ ప్రశ్నించారు. పొంగులేటి మీద ఈడీ రైడ్స్ జరిగాయని, వాటి గురించి ఏమన్నా చెబుతారా అని అన్నారు. మా మీద కేసులు పెట్టి ఏం చేసుకుంటారో చేసుకోండని సవాల్ విసిరారు. తాము బెదిరిస్తే భయపడమన్నారు. తాము మళ్లీ అధికారంలోకి వస్తామని, అప్పుడు ఒక్కొక్కరి సంగతి చెబుతామంటున్నారు.



# కేఎల్ఆర్ వెంచర్‌లో కరాటే పోటీలు

**ప్రజాభూమి ప్రతినిధి, మేడ్చల్ :**

మేడ్చల్ మల్కాజ్‌గిరి జిల్లా స్కూల్ గేమ్ ఫెడరేషన్ సంబంధించిన కరాటే పోటీలు శుక్రవారం మేడ్చల్ పట్టణంలోని కేఎల్ఆర్ వెంచర్‌లో ఘనంగా నిర్వహించారు. యూనివర్సల్ 369 కరాటే అకాడమీ ఫౌండర్ సాయికుమార్ ఆధ్వర్యంలో ఎస్‌జీఎఫ్ మేడ్చల్ మల్కాజ్గిరి జిల్లా సెక్రెటరీ కృష్ణయ్య, పీడీ ప్రసన్న కుమారి, సీనియర్ కరాటే మాస్టర్ విజయ్ కుమార్, రాజు యాదవ్ ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం నిర్వహించారు. ఈ పోటీల్లో జిల్లాలోని 150 మంది విద్యార్థులు పాల్గొన్నారు. వీరిలో బంగారు పతకాలు సాధించిన విద్యార్థులు, రాష్ట్రస్థాయిలో బంగారు పథకాలు సాధించి, జాతీయ స్థాయికి వెళ్లాలని వారు ఆకాంక్షించారు. క్రీడారులు క్రీడల్లో ప్రతిభ కనబర్చి మేడ్చల్ మల్కాజిగిరి జిల్లాకి మంచి పేరు తీసుకురావాలన్నారు. ఈ సందర్భంగా క్రీడాకారులను అభినందించారు.

# అంబులెన్స్‌లో అకస్మిక తనిఖీ

**ప్రజాభూమి ప్రతినిధి, కీసర :**

మేడ్చల్ జిల్లా కీసర మండల పరిధిలోని కీసర ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో ఉన్న కీసర 108 అంబులెన్స్ వాహనాన్ని మేడ్చల్ జిల్లా ప్రోగ్రామ్ మేనేజర్ షేక్ జాన్ షాహిద్ అకస్మిక తనిఖీ చేశారు. ఈ సందర్భంగా అంబులెన్స్‌లోని రికార్డులను పరిశీలించారు. కీసర మండల ప్రజలకు అందుతున్న అత్యవసర సేవల గురించి సిబ్బందిని ఆరాతీశారు. అంబులెన్స్‌లో ఉన్న వైద్య పరికరాలను పరిశీలించి, వాటి పనితీరును ఈఎంటీ రవిని అడిగి తెలుసుకున్నారు. ఎమర్జెన్సీ మందులు అందుబాటులో ఉన్నాయా లేవా అని సిబ్బందిని అడిగి తెలుసుకొని, మందుల స్టాక్ రికార్డ్స్‌ను పరిశీలించారు. ఎలాంటి అత్యవసర ఏర్పడిన ప్రజలకూ అంబులెన్స్ సేవలు సత్వరమే అందేలా చర్యలు తీసుకోవాలని సిబ్బందికి సూచించారు. అత్యవసర పరిస్థితుల్లో ఉన్న క్షతగాత్రలకు తక్కువ సమయంలో అంబులెన్స్ అందుబాటులో ఉండాలని సిబ్బందికి సూచనలు చేశారు. కార్యక్రమంలో కీసర 108 సిబ్బంది ఈఎంటీ చిత్రం రవి, పైలట్ ఆంజనేయులు తదితరులు పాల్గొన్నారు.

# అంబేడ్కర్ విగ్రహం వద్ద దళిత నాయకుల నిరసన

**ప్రజాభూమి ప్రతినిధి, శామీర్‌పేట్ :**

బాబా అంబేద్కర్ విగ్రహం కనబడకుండా ప్రహరీ నిర్మించినందుకు శుక్రవారం నగరంలోని ట్యాంక్‌బండ్ అంబేద్కర్ విగ్రహం వద్ద దళిత నాయకులు కొవ్వొత్తులతో నిరసన తెలిపారు. కార్యక్రమంలో తెలంగాణ రాష్ట్ర అంబేద్కర్ యువజన సంఘం అధ్యక్షుడు అవిలయ్య, రాష్ట్ర జనరల్ సెక్రటరీ నాగరాజు, తెలంగాణ ఎస్సీ, ఎస్టీ వెల్ఫేర్ అసోసియేషన్ నాయకులు యాదగిరి, రమేష్, రాజు, బాలకృష్ణ, దయానంద్, మేడ్చల్ జిల్లా యువజన సంఘం నాయకులు వెంకటేష్, సంఘం మండల ఉపాధ్యక్షులు నరేష్, మలక్‌పేట్ గ్రామ అధ్యక్షులు బాలు, మండల యావజన నాయకులు మేడిపల్లి ప్రకాశ్ తదితరులు పాల్గొన్నారు.

# కొనుగోలు కేంద్రాలను సద్వినియోగం చేసుకోవాలి

## ఎమ్మెల్యే రామ్మోహన్ రెడ్డి

**ప్రజాభూమి ప్రతినిధి, వికారాబాద్:**

పరిగి నియోజకవర్గ గండీడ్ మండలం సల్కార్ పేట్ గ్రామంలో శుక్రవారం డీసీసీ అధ్యక్షులు, పరిగి ఎమ్మెల్యే డాక్టర్ టి.రామ్మోహన్‌రెడ్డి ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే రామ్మోహన్‌రెడ్డి మాట్లాడుతూ రైతులు ధాన్యాన్ని కొనుగోలు కేంద్రంలో ప్రభుత్వ మద్దతు ధరతో విక్రయించుకోవాలన్నారు. సన్న వడ్లకు రూ.500 బోనస్ కూడా ప్రభుత్వం చెల్లిస్తుందన్నారు. రైతులకు అందుబాటులో ఉండేందుకు ప్రభుత్వం గ్రామాల్లో ధాన్యం కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేస్తుందన్నారు.

# జైలుకైనా వెళ్తాం..







**ప్రజాభూమి ప్రతినిధి, హైదరాబాద్:**

సీఎం రేవంత్ రెడ్డి సవాల్ స్వీకరించడానికి తాము సిద్ధంగా ఉన్నామని, మూసీ ప్రజల ఇళ్లను కాపాడడం కోసం నదీ పరివాహక ప్రాంతంలో ఉండటానికైనా సిద్ధమేనని కేంద్రమంత్రి కిషన్ రెడ్డి అన్నారు. అసలు మూసీ పరివాహక ప్రాంతం గురించి సీఎంకు ఏం తెలుసని ప్రశ్నించారు. శుక్రవారం ఇందిరా పార్క్‌లోని ధర్నా చౌక్ ప్రాంతంలో కిషన్ రెడ్డి అధ్యక్షతన బీజేపీ నాయకులు, కార్యకర్తలు బాధితులతో కలిసి ధర్నాకు దిగారు. ఈ సందర్భంగా కిషన్ రెడ్డి మాట్లాడుతూ.. ఎన్నో ఏళ్ల నుంచి ఇక్కడ పేదలకు ప్రభుత్వాలే ఓటరు కార్డులిచ్చాయని, రోడ్లు, కరెంట్ లాంటి మౌలిక సదుపాయాలు కల్పించాయని, ఇప్పుడు ఉన్నట్లుండి వాళ్ల ఇళ్లు కూల్చేస్తామనడం అన్యాయమని ఆగ్రహం వ్యక్తం చేశారు. పేదల ఇళ్లు కూల్చేస్తే చంచల్‌గూడ జైలుకు వెళ్లడానికైనా సిద్ధంగా ఉన్నామని చెప్పారు. మూసీ సుందరీకరణ ముఖ్యమా? కాలనీలకు రోడ్లు ముఖ్యమా? గ్రేటర్ మున్సిపాలిటీకి, వాటర్ బోర్డుకు, వీధి లైట్ల కోసం నిధులు లేవు గానీ, లక్షా 50 వేల కోట్లు అప్పు తెచ్చి మూసీ సుందరీకరణ అవసరమా..? అని ప్రశ్నించారు. మూసీ పరివాహకంలో ఉన్న ప్రభుత్వ కార్యాలయాలు, బస్టాండ్, మెట్రో స్టేషన్ పరిస్థితి ఏంటి..? మూసీ పక్కన ఏళ్లుగా ఉన్న దేవాలయాలను కూల్చే దమ్ముందా..? పేదలపై ప్రతాపం ఎందుకు చూపిస్తున్నారు? అని కిషన్ రెడ్డి నిలదీశారు. మూసీ బాధితులకు అండగా బీజేపీ ఉంటుందని స్పష్టం చేశారు. వారి కోసం అవసరమైతే చంచల్ గూడ జైలుకు అయినా, చర్లపల్లి జైలుకు అయినా వెళ్లేందుకు తాము సిద్ధంగా ఉన్నామన్నారు. "రేవంత్ పోలీసులతో వస్తాడా? ఎలా వస్తాడో కానీ బస్తీల్లోకి రావాలి. ఆయన్ను ప్రజలు ఏమనకుండా మేము రక్షణగా ఉంటామన్నారు.

**బీజేపీకి జైలు శిక్ష కొత్తేం కాదు: బండి సంజయ్**

బీజేపీకి లాఠీ దెబ్బలు, జైలు శిక్షలు కొత్తేం కాదని, పేదల కోసం ఎంతవరకైనా పోరాడతామని, అవసరమైతే రాష్ట్రాన్ని దిగ్బంధిస్తామని కేంద్ర హోం శాఖ సహాయ మంత్రి బండి సంజయ్ అన్నారు. మూసీ సుందరీకరణకు లక్షన్నర కోట్లు ఎందుకని బండి సంజయ్ ప్రశ్నించారు. మోడీ సబర్మతి రివర్ ఫ్రంట్‌ని రూ.7 వేల కోట్లలో కట్టారని, వేల కిలో మీటర్ల పరిధిలో నిర్వహిస్తున్న నమామి గంగే ప్రాజెక్ట్ కు కేవలం రూ.40 వేల కోట్లేనని, కానీ మూసీకి మాత్రం దేశంలోనే అత్యధికంగా నిధులు ఖర్చుచేయడం ఏంటని నిలదీశారు. బీఆర్ఎస్ ఏక్ నిరంజన్ పార్టీ అని అంతా ఒక్కడిగా నడిచిందని, కాంగ్రెస్ లో అందరూ ముఖ్యమంత్రులే అని, ఎవరికి వారు ఇష్టం వచ్చినట్లు మీడియా ముందు మాట్లాడుతున్నారని అన్నారు. అందుకే కాంగ్రెస్ పెద్ద డ్రామా కంపెనీలా తయారైంది అంటూ బండి సంజయ్ విమర్శించారు. మూసీ బాధితులకు అండగా, వారి పక్షాన పోరాడటానికి రాష్ట్ర పార్టీ అధ్యక్షుడు, కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి నాయకత్వంలో ముందడుగు వేస్తున్నామని ఎంపీ ఈటల రాజేందర్ అన్నారు. మూడు నెలలుగా రాష్ట్ర వ్యాప్తంగా హైడ్రా కూల్చివేతలు, మూసీ కూల్చివేతలతో పేదలకు కంటి మీద కునుకు లేకుండా పోయిందని ఆవేదన వ్యక్తం చేశారు. ఎక్కడ చూసినా పేదల కన్నీళ్లతో రాష్ట్రం కకావికలమవుతోందన్నారు. అందుకే బాధితులందరికీ బీజేపీ తరపున ప్రతి నాయకుడూ పోరాటానికి సిద్ధమయ్యామని తెలిపారు. నల్లగొండ ప్రజలు బాగుపడాలంటే మూసీ ప్రక్షాళన జరగాలి.. బీజేపీ కూడా అదే డిమాండ్ చేస్తోంది.. కానీ పేదల బ్రతుకులను వినాశనం చేస్తామంటే ఊరుకునేది లేదని హెచ్చరించారు.

# జానీ మాస్టర్ విడుదల

**ప్రజాభూమి ప్రతినిధి, హైదరాబాద్:**

చంచల్‌గూడ జైలు నుంచి ప్రముఖ కొరియోగ్రాఫర్ జానీ మాస్టర్ శుక్రవారం విడుదల అయ్యారు. ఆయనకు కుటుంబసభ్యులు, అభిమానులు స్వాగతం పలికారు. కాగా, లైంగిక వేధింపుల కేసులో నిందితుడిగా ఉన్న జానీ మాస్టర్‌కు తెలంగాణ హైకోర్టు గురువారం షరతులతో కూడిన బెయిల్ మంజూరు చేసిన విషయం తెలిసిందే. వివరాల్లోకి వెళితే.. జానీ తనపై 2019లో లైంగిక వేధింపులకు పాల్పడ్డాడంటూ ఆయన మహిళా అసిస్టెంట్ పోలీసులకు ఫిర్యాదు చేశారు. ఓ సినిమా షూటింగ్ కోసం ముంబై వెళ్లిన సమయంలో హోటల్‌లో అత్యాచారానికి పాల్పడ్డాడు. ఈ విషయం ఎవరికైనా చెబితే ఇండస్ట్రీలో ఎప్పటికీ పనిచేయలేవని బెదిరించాడు అంటూ ఆమె ఫిర్యాదు చేసింది. దీంతో పోలీసులు పోక్సో కేసు నమోదు చేశారు. ఈ క్రమంలో జానీ మాస్టర్ జైలు జీవితం గడపాల్సి వచ్చింది. తాజాగా షరతులతో కూడిన బెయిల్ మంజూరు కావడంతో శుక్రవారం విడుదల అయ్యారు. మొత్తం రెండు వారాల పాటు ఆయన జైలు జీవితం గడిపారు. పోక్సో చట్టం కింద కేసు నమోదవడంతో ఆయనకు ప్రకటించిన నేషనల్ అవార్డును నిలిపివేస్తున్నట్లు అవార్డుల కమిటీ ప్రకటించింది.

# మూసీ పునర్జీవం చేసి తీరుతాం

**ప్రజాభూమి ప్రతినిధి, హైదరాబాద్:**

మూసీ పునర్జీవం చేసి తీరుతామని, మూసీ నిర్వాసితులకు మంచి జీవితం ఇస్తామని మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి తెలిపారు. పేదల విషయంలో రాజకీయాలు వద్దని, పేదలను అడ్డుపెట్టుకుని రాజకీయ లబ్ధి పొందాలని చూడవద్దని ప్రతిపక్షాలకు సూచించారు. మంచి చేసే విషయంలో సూచనలు చేయండి.. తమ పనుల్లో ఏదైనా పొరపాట్లు ఉంటే చెప్పాలన్నారు. దక్షిణ కొరియా రాజధాని సియోల్ పట్టణంలో హన్ నది పునరుజ్జీవన ప్రాజెక్టును పరిశీలించేందుకు వెళ్లిన మంత్రులు, అధికారులు బృందం శుక్రవారం తిరిగి తెలంగాణకు చేరుకున్నారు. ఈ సందర్భంగా శంషాబాద్ ఎయిర్ పోర్టులో మీడియాతో మంత్రి పొన్నం ప్రభాకర్, సీఎం సలహాదారు వేం నరేందర్ రెడ్డి తదితరులతో కలిసి మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి మీడియాతో మాట్లాడారు. లక్షలాది మంది కుటుంబాలకు ఈ ప్రభుత్వం భరోసా ఇస్తోందని సియోల్ లో ఒకప్పుడు మన మూసీ కంటే ఎక్కువ మురుగు ఉండేదని వాళ్లు అద్భుతంగా సియోల్ నదిని ప్రక్షాళన చేశారని చెప్పారు. సియోల్ లోని పరిస్థితులను పరిశీలించి వచ్చామన్నారు. అక్కడ ఉన్న స్పోర్ట్స్ సిటీ, స్మార్ట్స్ సిటీ, వ్యర్థాల నిర్వహణ, ఎస్టీపీలు పరిశీలించామన్నారు. తాము పరిశీలించిన అంశాలపై ఒకటి రెండు రోజుల్లో ముఖ్యమంత్రికి, రాష్ట్ర కేబినెట్ కు రిపోర్టు ఇస్తామన్నారు.

# 2019 నుంచే మూడు బ్యారేజీల్లో సమస్యలు

**ప్రజాభూమి ప్రతినిధి, హైదరాబాద్:**

కాళేశ్వరం ప్రాజెక్టులో భాగంగా నిర్మించిన మేడిగడ్డ, అన్నారం, సుందిళ్ల ఆనకట్టల్లో 2019 నుంచే సమస్యలు ఉత్పన్నమయ్యాయని, వాటిపై నీటిపారుదల శాఖ ముఖ్యకార్యదర్శి, ఈఎన్సీ జనరల్ సమావేశాలు సైతం నిర్వహించారని విశ్రాంత ఈఎన్సీ నల్లా వెంకటేశ్వర్లు తెలిపారు. వరుసగా రెండో రోజు ఆయన కాళేశ్వరం కమిషన్ ముందు హాజరయ్యారు. మూడు ఆనకట్టలకు సంబంధించిన పలు అంశాలపై వెంకటేశ్వర్లును కమిషన్ ప్రశ్నించింది. మొదట నిర్మించిన కాఫర్ డ్యాం వరదలో మునిగిపోవడంతో ఎత్తు పెంచాల్సి వచ్చిందన్న వెంకటేశ్వర్లు... డిజైన్ల తయారీలో ఆలస్యం జరిగిందని చెప్పారు. డిజైన్ల ఖరారులో ఆలస్యం, మార్పుల కారణంగా అంచనా వ్యయం పెరిగిందని కమిషన్‌కు వివరించారు. డిజైన్‌లో మార్పులతో అంచనా వ్యయం అంత భారీగా పెరుగుతుందా? అని కమిషన్ ప్రశ్నించింది. ఈ దశలో వెంకటేశ్వర్లుపై కమిషన్ ఆగ్రహం వ్యక్తం చేసినట్లు సమాచారం. కాళేశ్వరానికి ముందు ప్రాణహిత చేవెళ్ల కోసం రూ.14వేల కోట్లకు పైగా విలువైన పనులు చేశారని.. అందులో రూ.750 కోట్ల విలువైన పనులు ఫలితం లేకుండా పోయాయని వెంకటేశ్వర్లు తెలిపారు. సవరించిన అంచనా వ్యయాన్ని అప్పటి నీటిపారుదల శాఖ ముఖ్య కార్యదర్శి, ప్రత్యేక ప్రధాన కార్యదర్శి ఆమోదించారని చెప్పారు. మేడిగడ్డ విషయంలో సబ్ స్టాన్షియల్ సర్టిఫికెట్, మిగతా రెండు బ్యారేజీలకు పూర్తి సర్టిఫికెట్ ఇచ్చామన్న వెంకటేశ్వర్లు.. స్థానిక అంశాలు, భూసేకరణ వల్లే బ్యారేజీల పనుల్లో ఆలస్యం అయినట్లు వివరించారు. పనులు ఆలస్యం అవుతున్నప్పుడు మౌఖిక ఆదేశాలు ఇచ్చామన్నారు. అత్యవసరం కాబట్టే డ్రాయింగ్స్ ఆలస్యమైనా పనులు చేయాలని చెప్పామని పేర్కొన్నారు. అఫిడవిట్ లో ఇచ్చిన సమాచారానికి, చెబుతున్న సమాధానాలకు పొంతన లేదని కమిషన్ మరోమారు ఆగ్రహం వ్యక్తం చేసినట్లు సమాచారం. ఎవరో చెబితే వారిని సంతృప్తి పరిచేందుకు పనులు చేశారని.. వేరే వాళ్లు చేసిన తప్పులు మీద వేసుకునే ప్రయత్నం చేయొద్దని కమిషన్ సూచించినట్లు తెలిసింది. సాధారణం అంటూ సమాధానాలు చెప్పొద్దని.. మూడు బ్యారేజీలకు సంబంధించి స్పష్టంగా సమాధానాలు ఇవ్వాలని ఆదేశించింది. కొన్ని ప్రశ్నలకు సమాధానాలు, వాటికి ఆధారాలను సోమవారం సమర్పిస్తానని వెంకటేశ్వర్లు చెప్పడంతో.. అందుకు కమిషన్ అనుమతి ఇచ్చింది. మళ్లీ సోమవారం విచారణకు హాజరు కావాలని ఆదేశించింది.

# 'హైడ్రా' ఆర్డినెన్స్‌పై సీఎస్‌కు నోటీసులు

**ప్రజాభూమి ప్రతినిధి, హైదరాబాద్:**

'హైడ్రా'కు ఆర్డినెన్స్‌పై తెలంగాణ హైకోర్టులో పిల్ దాఖలైంది. హైడ్రాకు విస్తృత అధికారాలు కట్టబెట్టడం చట్టవిరుద్ధమని మాజీ కార్పొరేటర్ మంచిరెడ్డి ప్రశాంత్ రెడ్డి ప్రజాప్రయోజన వ్యాజ్యం దాఖలు చేశారు. హైడ్రా ఆర్డినెన్స్ సస్పెన్షన్‌కు మధ్యంతర ఉత్తర్వులు ఇవ్వాలని కోరారు. విచారణ చేపట్టిన హైకోర్టు.. మూడు వారాల్లో కౌంటర్ దాఖలు చేయాలని సీఎస్, సహా ప్రతివాదులకు నోటీసులు జారీ చేసింది. తదుపరి విచారణ మూడు వారాలకు వాయిదా వేసింది. హైడ్రాకి విస్తృతాధికారాలు కల్పిస్తూ ప్రభుత్వం తీసుకొచ్చిన ఆర్డినెన్స్‌కు ఇటీవల రాష్ట్ర గవర్నర్ జిష్ణుదేవ్ వర్మ ఆమోదం తెలిపారు. దీంతో హైడ్రా చేపట్టబోయే అన్ని కార్యకలాపాలకు చట్టబద్ధత లభించింది. ఈ చట్టాన్ని రాబోయే అసెంబ్లీ సమావేశాల్లో ప్రవేశపెట్టి ఆమోదించనున్నట్లు తెలుస్తోంది.

# కొండా సురేఖపై కోర్టు సీరియస్

**ప్రజాభూమి ప్రతినిధి, హైదరాబాద్:**

బీఆర్ఎస్ వర్కింగ్ కేటీఆర్‌పై మంత్రి కొండా సురేఖ చేసిన అనుచిత వ్యాఖ్యలు నాంపల్లి కోర్టు సీరియస్ అయింది. భవిష్యత్‌లో ఇంకెప్పుడూ కేటీఆర్‌పై ఇటువంటి కామెంట్స్ చేయవద్దని మంత్రి కొండా సురేఖను మందలించింది. తనపై మంత్రి అసభ్యకరమైన వ్యాఖ్యలు చేశారంటూ బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ సిటీ సివిల్ కోర్టులో దాఖలు చేసిన 100 కోట్ల పరువు నష్టం కేసుపై శుక్రవారం విచారణ జరిగింది. ఈ సందర్భంగా మంత్రి కొండా సురేఖ తీరును సిటీ సివిల్ కోర్టు తప్పు పట్టింది. కొండా సురేఖ వ్యాఖ్యలను మీడియా, సోషల్ మీడియా, యూట్యూబ్, ఫేస్ బుక్, గూగుల్ ప్లాట్ ఫామ్స్ నుంచి తొలగించాలని ఆదేశాలు జారీ చేసింది. మంత్రి కొండా సురేఖ అనుచిత కామెంట్స్ ప్రసారం చేసిన, కథనాలు ప్రచురించిన మీడియా సంస్థలకు కూడా సిటీ సివిల్ కోర్టు ఆదేశాలు ఇచ్చింది. మంత్రి కామెంట్లకు సంబంధించిన అన్ని కథనాలను తొలగించాలని చెప్పింది. కొండా సురేఖ కామెంట్స్ సమాజంలో చెడు ప్రభావాన్ని చూపుతాయని పేర్కొంది. ఆమె వ్యాఖ్యలకు సంబంధించిన అన్ని కథనాలు, వీడియోలు పబ్లిక్ డొమైన్‌లో ఉండటానికి వీల్లేదని చెప్పింది. పిటిషన్ విచారణ సమయంలో కొండా సురేఖ చేసిన వ్యాఖ్యలు తీవ్ర అభ్యంతరకరంగా ఉన్నాయంటూ మండిపడింది. ఓ బాధ్యత గల మహిళ మంత్రి ఇలాంటి కామెంట్స్ చేయటం ఆశ్చర్యాన్ని కలిగిస్తోందని పేర్కొన్నారు. ఇలాంటి అడ్డగోలు వ్యాఖ్యలు మరోసారి చేయవద్దని హితవు పలికింది. ఆ వ్యాఖ్యలు సమాజంలో చెడు ప్రభావాన్ని చూపుతాయని కోర్టు పేర్కొంది.

# బెటాలియన్ కానిస్టేబుళ్ల ఊరట

**ప్రజాభూమి ప్రతినిధి, హైదరాబాద్:**

బెటాలియన్ కానిస్టేబుళ్ల సెలవుల రద్దు నిర్ణయాన్ని పోలీసు శాఖ తాత్కాలికంగా వాయిదా వేసింది. కానిస్టేబుళ్ల కుటుంబ సభ్యుల ఆందోళనల నేపథ్యంలో ఈ మేరకు నిర్ణయం తీసుకున్నది. ఒకే పోలీస్ విధానం ఉండాలని, తమిళనాడు, కర్ణాటక రాష్ట్రాల్లో ఉన్న విధానాన్ని అమలు చేయాలని కానిస్టేబుళ్ల కుటుంబ సభ్యులు వివిధ ప్రాంతాల్లో రెండు రోజులుగా ఆందోళన చేస్తున్నారు. ఈ ఆందోళనలు శుక్రవారం హైదరాబాద్‌కు పాకాయి. ఇందులో భాగంగానే బెటాలియన్ కానిస్టేబుళ్ల భార్యలు శుక్రవారం సెక్రటేరియట్ ముట్టడికి పిలుపునిచ్చారు. వారి ఆందోళనలతో ఉద్రిక్త వాతావరణ నెలకొన్నది. సెక్రటేరియట్ పరిసర ప్రాంతాలన్నీ ఆందోళనలు, నినాదాలతో అట్టుడికాయి. ఆందోళన చేస్తున్న వారిని అదుపులోకి తీసుకుని అక్కడి నుంచి తరలించారు.

**కొండాపూర్ రూట్‌లో భారీగా ట్రాఫిక్ జామ్..**

హైదరాబాద్‌లోని కొండాపూర్ చౌరస్తాలో కొండాపూర్ 8వ బెటాలియన్ ముందు పోలీస్ కానిస్టేబుళ్ల కుటుంబ సభ్యులు శుక్రవారం భారీ ధర్నా చేపట్టారు. ప్రధాన రహదారిపై బైఠాయించి కానిస్టేబుళ్ల భార్యలు, పిల్లలు ఆందోళనకు దిగారు. 'వి వాంట్ ఎక్ పోలీస్' అంటూ నినాదాలు చేశారు. దీంతో గచ్చిబౌలి కొండాపూర్ రూట్‌లో భారీగా ట్రాఫిక్ జామ్ అయింది. ట్రాఫిక్‌ని కొత్తగూడ కొండాపూర్ ఫ్లై ఓవర్ మీదుగా మళ్లించారు. రోడ్డుపై ట్రాఫిక్ జామ్ కావడంతో బెటాలియన్ ప్రధాన ద్వారం ముందు బెటాలియన్ కానిస్టేబుళ్లు, వారి కుటుంబ సభ్యులు ఆందోళన చేశారు.

# రూ. వెయ్యి కోట్ల విలువైన భూములు మాయం!

**ప్రజాభూమి ప్రతినిధి, హైదరాబాద్:**


సీనియర్ ఐఏఎస్ అధికారి ఆమోయ్ కుమార్ ఈడీ విచారణ మూడో రోజు ముగిసింది. రంగారెడ్డి జిల్లా మహేశ్వరం మండలం నాగారం భూదాన్ భూముల బదిలీ వ్యవహారంలో అక్రమాలకు సంబంధించి ఆరోపణల నేపథ్యంలో ఆయన్ను అధికారులు విచారించారు. శుక్రవారం ఉదయం 6గంటలకే అమోయ్ కుమార్ ఈడీ కార్యాలయానికి చేరుకున్నారు. 9గంటల నుంచి సాయంత్రం ఐదున్నర గంటల వరకు సుదీర్ఘంగా ప్రశ్నించారు. 42 ఎకరాల భూమి బదిలీ చేసినట్టు ఆరోపణలు ఉన్నాయి. విచారణలో భాగంగా అమోయ్‌ను ఈడీ అధికారులు రంగారెడ్డి జిల్లా కలెక్టరేట్‌కు తీసుకెళ్లి... తిరిగి ఈడీ కార్యాలయానికి తీసుకెళ్లారు.

**రూ.వెయ్యి కోట్ల భూములు మాయం!**

ఐఏఎస్ అమోయ్ కుమార్ పై మరో ఫిర్యాదు నమోదు అయ్యింది. కోట్ల విలువ చేసే భూమిని మాయం చేశారని మధురానగర్ కాలనీ ప్లాట్ ఓనర్స్ అసోసియేషన్ సభ్యులు ఫిర్యాదు చేశారు. రంగారెడ్డి జిల్లాలో కలెక్టర్ గా విధులు నిర్వర్తించిన సమయంలో అధికారాన్ని అడ్డం పెట్టుకొని 840 మందిని మోసం చేశారని రంగారెడ్డి జిల్లా తట్టి అన్నారం గ్రామంలోని మధురానగర్ కాలనీ ప్లాట్ ఓనర్స్ అసోసియేషన్ సభ్యులు హైదరాబాద్ లోని ఈడీ కార్యాలయంలో ఫిర్యాదు చేశారు. దాదాపు రూ.వెయ్యి కోట్లు విలువ చేసే భూమిని అమోయ్ కుమార్ మాయం చేశారని ఫిర్యాదులో పేర్కొన్నారు. కాగా బీఆర్ఎస్ హయాంలో రంగారెడ్డి, మేడ్చల్ మల్కాజ్‌గిరి జిల్లాల కలెక్టర్‌గా పని చేసిన అమోయ్ కుమార్ భూకేటాయింపుల్లో అవకతవకలు జరిపారని పలు ఫిర్యాదులు రావడంతో ఈడీ నోటీసులు జారీ చేసి, విచారిస్తోంది.







## అనుమానాస్పద స్థితిలో కోతుల మృత్యువాత..

**ప్రజాభూమి ప్రతినిది వేములవాడ:**

వేములవాడ మున్సిపల్ పరిధిలోని నాంపల్లి శాంతినగర్ లో సుమారు 40 నుంచి 50 వరకు కోతుల వరకు అనుమానస్పద స్థితిలో మృతి చెంది ఉన్నాయి.అయితే మృతి చెందిన కోతులను ఒకే దగ్గర కుప్పలుగా వేసి ఉండటంతో కోతులను ఎవరైనా చంపి వేశారా.. లేక ఏదైనా క్రిమిసంహారక మందు తిని మృతి చెందయా అనే విషయం తెలియాల్సి ఉంది..



## వేములవాడ నుంచి అరుణాచలానికి ఆర్టీసీ బస్సు

**ప్రజాభూమి ప్రతినిది వేములవాడ:**

అరుణాచలం గిరి ప్రదక్షిణకు నవంబర్ 13న వేములవాడ నుంచి ఆర్టీసీ బస్సు వెళ్లనున్నట్లు డీఎం శ్రీనివాస్ తెలిపారు. టూర్ ప్యాకేజీ ధర ఒక్కొక్కరికి రూ.4,500 అని పేర్కొన్నారు. గిరి ప్రదక్షిణ పూర్తయిన తర్వాత నవంబర్ 15న బయలుదేరి 16న ఆలంపూర్ జోగులంబ అమ్మవారి దర్శనం, అక్కడి నుంచి వేములవాడకు చేరుకుంటుందని వివరించారు.



## మానేరు డ్యాం లో వలలో చిక్కిన కొండచిలువ

**ప్రజాభూమి ప్రతినిధి, గన్నేరువరం :**

మండలంలోని యాస్వాడ గ్రామం సమీపంలోని లోయర్ మానేరు డ్యాం బ్యాక్ వాటర్ లో మత్స్యకారుల వేసిన వలలో కొండచిలువ చిక్కింది. మండల కేంద్రానికి చెందిన పాకాల పరశురాములు అనే మత్స్యకారుడు గురువారం నీళ్లల్లో చేపల వల వేసి ఇంటికి రాగా మరుసటి రోజు శుక్రవారం మళ్లీ తీసుకు రావడానికి వెళ్ళగా ఆ క్రమంలో వలన తీస్తుండగా కొండచిలువ అగుపడిందని, భయంతో పక్కనే ఉన్న మరో మత్స్యకారుడు గువ్వ రాజుకు సమాచారం ఇవ్వడంతో అక్కడే ఉన్న మరికొందరు మత్స్యకారులు రంగన వేణి లచ్చయ్య, చందు, అంజి లు వచ్చి దానిని బయటకి తీసి చంపేశారని తెలిపారు.

# పోలీస్ అమరుల త్యాగాలు చిరస్మరణీయం

**జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్**
**సిరిసిల్ల పట్టణంలో భారీగా బైక్ ర్యాలీ**

**ప్రజాభూమి ప్రతినిధి, సిరిసిల్లఫ**



పట్టణంలో పోలీస్ అమరవీరుల సంస్మరణ వారోత్సవాలాలో భాగంగా జిల్లా పోలీస్,17th బెటాలియన్ సంయుక్తంగా నిర్వహించిన బైక్ ర్యాలీలో పాల్గొన్న జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్ ఐపీఎస్.,17th బెటాలియన్ కమాండెంట్ శ్రీనివాస్ రావు.శుక్రవారం రోజున సిరిసిల్ల పట్టణంలో పట్టణ పోలీస్ స్టేషన్ నుండి గాంధీ,అంబేద్కర్, కొత్త బస్టాండ్, నేతన్న చౌరస్తా నుండి గాంధీ చౌక్ మీదుగా ఎస్పీ క్యాంపు కార్యాలయం వరకు ఉత్సాహంగా సాగిన బైక్ ర్యాలీ.ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ. ప్రజా రక్షణలో, శాంతి భద్రతల పరిరక్షణలో నిబద్ధతతో విధి నిర్వహణ చేస్తూ ప్రాణాలను సైతం లెక్క చేయకుండా ముందుకు సాగుతున్న పోలీసుల కృషి అభినందనీయమని, ప్రజా క్షేమం కోసం పని చేస్తూ అమరులైన వారి త్యాగాలను స్మరించుకునేలా ప్రతి సంవత్సరం పోలీస్ ఫ్లాగ్ డే. నిర్వహిస్తున్నామని,అమరుల త్యాగాలను స్పూర్తిగా తీసుకుని ప్రజలతో మరింత మమేకం అవుతూ వారి మన్నలను పొందేలా విధులు నిర్వహిస్తున్నామని,పోలీస్ అమరవీరుల త్యాగాలు స్మరిస్తూ వారి ఆశయ సాధన కోసం సమాజంలో ప్రతి ఒక్కరూ బాధ్యతగా మెలగాలని సూచించారు. ప్రతి ద్విచక్ర వాహనదారుడు తన స్వీయ రక్షణతో పాటు తన కుటుంబ క్షేమం కోసం హెల్మెట్ తప్పక ధరించాలని,వాహనదారులు ట్రాఫిక్‌రోడ్డు భద్రత నియమాలు పాటించాలని, వాహనదారులు చేసే చిన్న చిన్న తప్పిదాల వాళ్ళ జరిగే రోడ్డు ప్రమాదాల కారణంగా వాహనదారులు భారీ మూల్యం చెల్లించుకోవాల్సి వస్తుందన్నారు. వాహనదారులు ట్రాఫిక్ నిబంధనలు పాటించడం తనవంతు బాధ్యత గుర్తించాల్సిన అవసరం ఉందని,రోడ్డు ప్రమాదాల్లో అధికంగా తలకు గాయం కావడం వలన వాహనదారులు మరణించడం జరుగుతోందని,ప్రతి ఒక్కరు హెల్మెట్ తప్పని సరిగా ధరించి వాహనం నడపాలని ఎస్పీ కోరారు. ఈ కార్యక్రమంలో డిఎస్పీ చంద్రశేఖర్ రెడ్డి, సి.ఐ కృష్ణ, ఆర్.ఐ లు మధుకర్, రమేష్, సి.ఐ లు శ్రీనివాస్, మధుకర్, ఎస్.ఐ లు 17th బెటాలియన్ సిబ్బంది పాల్గొన్నారు.

# సర్పంచుల పెండింగ్ బకాయిలను వెంటనే విడుదల చేయాలి

**ఆందోళన బాట పట్టిన మాజీ సర్పంచులు**

**ప్రజాభూమి ప్రతినిధి, రాజన్న సిరిసిల్ల:**



జిల్లా కేంద్రంలో తాజా మాజీ సర్పంచ్ల జేఏసీ ఆధ్వర్యంలో సర్పంచులకు రావాల్సిన పెండింగ్ బిల్లులు తక్షణమే విడుదల చేయాలని రిలే నిరాహారదీక్షలు 8వ రోజు జిల్లా కార్యవర్గ కమిటీ మరియు ఇల్లంతకుంట, ముస్తాబాద్, తంగళ్ళపల్లి మండల సర్పంచులందరూ రిలే నిరాహారదీక్షలో పాల్గొన్నారు.సర్పంచుల యొక్క ఉద్యమాన్ని 8వ రోజు జరిగే రిలే నిరాహార దీక్షగా మాత్రమే చూడద్దని, మేము గత 8 నెలల నుంచి రాష్ట్ర ప్రభుత్వాన్ని సర్పంచులకు రావాల్సిన పెండింగ్ బిల్లులు విడుదల చేయాలని శాంతియుతంగా అడుగుతూనే ఉన్నామని అయినా సర్పంచ్ల పట్ల రాష్ట్ర ప్రభుత్వం నిర్లక్ష్యం వహిస్తుందని, అందుకే రిలే నిరాహార దీక్షలు చేపడుతున్నామని ఈనెల 28వ తారీకు వరకు మాకు గనుక స్పందన రాకపోతే తర్వాత జిల్లాజేఏసీ భవిష్యత్ కార్యచరణ నిర్ణయించి చేసే ఏ కార్యక్రమానికైనా రాష్ట్ర ప్రభుత్వమే బాధ్యత వహించాలని మాట్లాడారు. జిల్లా కేంద్రంలో చేసే ఉద్యమం కి 28న రాష్ట్ర ప్రభుత్వం గనుక స్పందించకపోతే రాష్ట్రవ్యాప్తంగా ఉన్న అన్ని జిల్లాల సర్పంచులు కూడా పెద్ద ఎత్తున ఉద్యమం చేస్తామని వివిధ జిల్లా సర్పంచులు మాకు మద్దతు తెలపడం జరుగుతుంది అన్నారు.. మా దీక్షకు మద్దతుగా ముస్తాబాద్ మండల్ బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు బొంపల్లి సురేందర్ రావు మరియు సామాజిక ఉద్యమకారులు పాల్గొని సర్పంచులు చేసే ఉద్యమానికి ఎల్లవేళలా మా మద్దతు ఉంటాదని చెప్పడం జరిగింది. వీరికి తాజా మాజీ సర్పంచ్ల జేఏసీ కమిటీ రాజన్న సిరిసిల్ల జిల్లా పక్షాన కృతజ్ఞతలు తెలియజేస్తున్నాము. ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షులు అక్కెనపల్లి కరుణాకర్, ప్రధాన కార్యదర్శి దుమ్మ అంజయ్య, ఉపాధ్యక్షులు గణప శివజ్యోతి,కార్యదర్శిలు,గున్నాల లక్ష్మణ్, సిరికొండ శ్రీనివాస్, దోమకొండ ఎల్లం , కోల నరసయ్య,తాడేపు ఎల్లం, గాండ్ల సుమతి, చల్ల నారాయణ తదితర జిల్లా సర్పంచులు పాల్గొన్నారు..

# మత్స్యకారుల సంక్షేమానికి సర్కార్ కృషి





**మానకొండూర్ ఎమ్మెల్యే డాక్టర్ కవ్వంపల్లి అన్నారం చెరువులో చేప పిల్లల విడుదల***

**మానకొండూర్ ప్రతినిధి, ప్రజాభూమి:**

మత్స్యకారుల సంక్షేమానికి కాంగ్రెస్ ప్రభుత్వం పాటుపడుతోందని మానకొండూర్ శాసన సభ్యుడు డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ అన్నారు. మానకొండూర్ మండల అన్నారం గ్రామాల్లోని చెరువుల్లోకి శుక్రవారం ఆయన ప్రత్యేక పూజలు చేసి జలాల్లోకి పూలు చల్లుతూ చేప పిల్లలను వదిలారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ మాట్లాడుతూ మత్స్యకారుల కుటుంబాలు ఆర్థికంగా అభివృద్ధి చెందాలనే ఉద్దేశంతో ప్రభుత్వం ఉచిత చేప పిల్లల పంపిణీ కార్యక్రమానికి శ్రీకారం చుట్టిందని చెప్పారు. తొలి విడతలో కరీంనగర్ జిల్లాతోపాటు హనుమకొండ, వరంగల్, ములుగు, మహబూబాబాద్, జయశంకర్ భూపాలపల్లి, ఖమ్మం, భద్రాద్రి కొత్తగూడెం, జోగులాంబ గద్వాల జిల్లాల్లో చేప పిల్లల పంపిణీ కార్యక్రమం ప్రారంభం కాగా, రెండో విడుతలో మిగితా జిల్లాల్లో ఈ కార్యక్రమం కొనసాగుతున్నదని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆదేశాలతో చేప పిల్లల పంపిణీ కార్యక్రమం కొనసాగుతున్నదని, అందులో భాగంగానే అన్నారం చెరువులో చేప పిల్లలను వదలడం జరిగిందని ఆయన వివరించారు. ఈ కార్యక్రమాలలో మత్స్యశాఖ ఏడీ విద్యాభారతి, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు నందగిరి రవీంద్రచారి, మానకొండూర్ మండల వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ మర్రి ఓదెలు యాదవ్, వైస్ చైర్మన్ రామిడి తిరుమల్ రెడ్డి, కాంగ్రెస్ పార్టీ నాయకులు తాళ్లపల్లి సంపత్ గౌడ్, ముద్దసాని శ్రీనివాస్ రెడ్డి, గంగుల మహేందర్, మీస సత్యనారాయణ, మాడ తిరుపతిరెడ్డి, సాయిరి దేవయ్య, ఆర్ శ్రీనివాస్, సహదేవ్, ప్రేమ్ కుమార్, కోండ్ర సురేష్, రామాంజనేయులు, శ్రీధర్, సతీష్, కిషన్ పాల్గొన్నారు.



## వరి ధాన్యం కొనుగోలు కేంద్రాల పరిశీలన

**ప్రజాభూమి ప్రతినిది, వేములవాడ రూరల్:**

రైతులు తాము పండించిన పంటకు ప్రభుత్వం ఏర్పాటు చేసిన కొనుగోలు కేంద్రాల్లోనే విక్రయించాలని కాంగ్రెస్ నాయకులు సూచించారు. శుక్రవారం వట్టెముల గ్రామంలో కొనుగోలు కేంద్రాలను కాంగ్రెస్ నాయకులు పరిశీలించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం రైతుల సంక్షేమానికి నిరంతరం కృషి చేస్తోందని అన్నారు. కొనుగోలు కేంద్రాల్లోనే గిట్టుబాటు ధర లభిస్తుంది అని, రైతులు దళారులను నమ్మి మోసపోవద్దని కాంగ్రెస్ నాయకులు సూచించారు. ప్రతి ధాన్యం గింజని ప్రభుత్వం కొనుగోలు చేస్తోంది అని, రైతులు ఎటువంటి ఆందోళన చెందద్దని అన్నారు. ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ ఆదేశం మేరకే తాము కొనుగోలు కేంద్రాలను సందర్శించామని అన్నారు. బీఆర్ఎస్ నేతల మాయ మాటలను ప్రజలు నమ్మొద్దని సూచించారు. కొనుగోలు కేంద్రాన్ని పరిశీలించిన వారిలో మాజీ ఎంపీపీ రంగు వెంకటేశం గౌడ్, పార్టీ మండల అధ్యక్షుడు వకుళాభరణం శ్రీనివాస్, పరిశీలన అనంతరం మాజీ ఎంపిపి రంగు వెంకటేశం గౌడ్, పార్టీ మండల అధ్యక్షులు వకుళ భరణం శ్రీనివాస్, గ్రామ శాఖ అధ్యక్షుడు గుడిసె శంకర్, నాయకులు పొన్నం సత్యం, గుడిసె రాజేంద్ర ప్రసాద్, ఎమిరెడ్డి నరసింహ రెడ్డి, తిరుపతి రెడ్డి, లింగ రెడ్డి, కొట్టే గంగసాగర్, భుం రెడ్డి, రంగు అనిల్ తో పాటు కాంగ్రెస్ పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.



## ముంపు గ్రామాల సమస్యలు పరిష్కరించాలి

**ప్రజాభూమి ప్రతినిది వేములవాడ:**

మిడ్ మానేర్ భూ నిర్వాసితుల యొక్క సమస్యల పరిష్కారంలో నాటి ప్రభుత్వం పూర్తిస్థాయిలో వైఫల్యం చెందిందని బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు ఎర్రం మహేష్ అన్నారు. నేటి ప్రభుత్వం కూడా అదే వైఫల్యాలను కొనసాగిస్తుందని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. మంత్రి పొన్నం ప్రభాకర్ గౌడ్, స్థానిక ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ లు స్పందించి ముంపు గ్రామాల సమస్యలు పరిష్కారించాలని డిమాండ్ చేస్తున్నట్లు ఒక ప్రకటనలోపేర్కొన్నారు.




## విద్యారంగ సమస్యలను పరిష్కరించాలి

**ప్రజాభూమి ప్రతినిది వేములవాడ:**

వేములవాడ పట్టణంలోని తహసీల్దార్ కార్యాలయం ముందు ఎస్ఎఫ్ఎస్ఐ ఆధ్వర్యంలో విద్యారంగ సమస్యలు పరిష్కరించాలని నినాదాలు చేశారు. ఈ సందర్భంగా విద్యార్థులు ర్యాలీగా పట్టణ తహసీల్దార్ కార్యాలయం వద్దకు వచ్చి ఎమ్మార్వోకు వినతి పత్రం అందజేశారు. ప్రభుత్వం వెంటనే స్పందించి పెండింగ్ సమస్యలు, స్కాలర్షిప్లను పరిష్కరించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో విద్యార్థులు, ఎస్ఎఫ్ఎస్ఐ నాయకులు ఉన్నారు.

# పెండింగ్ స్కాలర్ షిప్ బకాయిలను విడుదల చేయాలి

**తహసీల్దార్ కి వినతి పత్రం అందజేసిన ఎస్ఎఫ్ఐ నాయకులు**

**ప్రజాభూమి ప్రతినిధి, ఇల్లంతకుంటా:**

మండలంలో ఎస్ఎఫ్ఐ రాష్ట్ర కమిటీ పిలుపులో భాగంగా స్కాలర్షిప్ ఫీజు రియంబర్స్మెంట్ బకాయలు తక్షణమే విడుదల చేయాలని స్థానిక ఇల్లంతకుంట మండల తహసిల్దార్ పారుక్ కి ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో వినతి పత్రం ఇవ్వడం జరిగింది. అనంతరం ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్షులు మంద అనిల్ కుమార్ మాట్లాడుతూ రాష్ట్రంలో గత ఐదు సంవత్సరాల నుండి పెండింగ్లో ఉన్న 8300 కోట్ల స్కాలర్షిప్ ఫీజు మెంబర్స్ మెంటు విడుదల చేయాలన్నారు. అదేవిధంగా స్కాలర్షిప్ లతో సంబంధం లేకుండా చదువు పూర్తి చేసిన విద్యార్థులకు ఉన్నత చదువుల కోసం సర్టిఫికెట్లు ఇవ్వాలని డిమాండ్ చేశారు. అదే విధంగా ఎస్సీ ,ఎస్టీ ,బీసీ ,మైనార్టీ గురుకులాలకు సొంత భవనాలు లేకపోవడం అద్దె భవనాల్లో ఉంటూ విద్యార్థులకు తీవ్రమైన ఇబ్బందులు పడుతున్నారని అనేకమార్లు చెప్పిన రాష్ట్ర ప్రభుత్వంపై అధికారులు కూడా పట్టించుకోవడం లేదన్నారు. విద్యార్థులు అద్దె భవనంలో ఉంటూ సరేనా మౌలిక సదుపాయాలు లేక సతమతం అవుతున్నామన్నారు. విద్యా రంగ సమస్యల పరిష్కారం చూపకుండా ఉంటే ప్రభుత్వ ఎమ్మెల్యే లను నియోజకవర్గలలో ఎక్కడికి అక్కడ అడ్డుకుంటాం అని హెచ్చరించారు. ఇప్పటికైనా రాష్ట్ర ప్రభుత్వం అధికారులు వెంటనే స్పందించి విద్యార్థులకు ఉన్నటువంటి సమస్యలను పరిష్కరించి గురుకులాలకు సొంత భవనాలు నిర్మించాలని అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం విద్యార్థుల పట్ల సవతి తల్లి ప్రేమ చూపిస్తుందని విద్యార్థుల జీవితాలతో చెలగాటమాడుతుందన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడి పది నెలలు గడుస్తున్న ఇప్పటివరకు విద్యాశాఖ మంత్రిని కేటాయించకపోవడం సిగ్గుచేటు అన్నారు. మరియు ప్రైవేట్ విద్యాసంస్థల ఫీజుల దోపిడిని అరికట్టాలని విద్యాహక్కు చట్టం ప్రకారం ఫీజుల కమిటీ ఏర్పాటు చేసి ఫీజు తీసుకోవాలని అన్నారు విద్య హక్కుచట్టాన్ని ఉల్లంఘించిన ప్రైవేటు యాజమాన్యాలపై చర్యలు తీసుకోవాలని అన్నారు.ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ మండల అధ్యక్షులు పెండేల ఆదిత్య, డివైఎఫ్ఐ కార్యదర్శి పినకాషి నాగరాజు ఎస్ఎఫ్ఐ నాయకులు చిగుర్ల అనిల్, తుమ్మ అమన్, బట్టి హరికృష్ణ, దమ్మని సుమన్ తదితరులు పాల్గొన్నారు





## సీసీ రోడ్డు పనులకు భూమి పూజ

**ప్రజాభూమి ప్రతినిది వేములవాడ:**

వేములవాడ మున్సిపల్ కార్యాలయ ఆవరణలో రూ.5 లక్షల SFC నిధులతో సీసీ రోడ్డు పనులకు మున్సిపల్ చైర్ పర్సన్ రామతీర్థపు మాధవి రాజు శుక్రవారం భూమి పూజ చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. మున్సిపల్ కార్యాలయ ఆవరణలో మట్టితో ఉన్న రోడ్డు వర్షాకాలంలో వర్షాల కారణంగా బురదమయం అవుతుంది. దీంతో వివిధ పనుల నిమిత్తం మున్సిపల్ కార్యాలయానికి వచ్చే ప్రజలు, వాహనదారులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు.



## విద్యార్థులు తప్పకుండా యునీఫాంలు ధరించాలి

**ప్రజాభూమి ప్రతినిధి, గన్నేరువరం :**

గన్నేరువరం మండలంలో ని జంగపల్లి ఈ రోజు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలను శుక్రవారం జిల్లా విద్యాధికారి జనార్దన్ రావు సందర్శించారు. ఈసందర్భంగా విద్యార్థులతో మాట్లాడి వారి భాషా నైపుణ్యాలను పరిశీలించారు. విద్యార్థులందరూ తప్పక యునీఫాం, షూలు, సాక్స్ లు ధరించి రావాలని సూచించారు. విద్యార్థుల వైయక్తిక నైపుణ్యాలను, సామర్థ్యము లను గుర్తించి ప్రోత్సహించాలని ఉపాధ్యాయులకు సూచించారు. భాషా సామర్థ్యాలను పెంపొందించాలని ఉపాధ్యాయులకు దిశా నిర్దేశం చేశారు.



## గౌడ సంఘం నూతన కమిటీ నియామకం

**ప్రజాభూమి ప్రతినిధి, గన్నేరువరం:**

మండలంలోని గునుకుల కొండాపూర్ గ్రామంలో గౌడ సంఘం కార్యవర్గాన్ని ఎన్నుకున్నారు. అధ్యక్షులు గా న్యాలపట్ల రమేష్ గౌడ్, ఉపాధ్యక్షులు గా తాళ్లపల్లి రవి కుమార్ గౌడ్, ప్రధాన కార్యదర్శి గా న్యాలపట్ల రవి గౌడ్, కోశాధికారి గా తాళ్లపల్లి పెద్ద రాజయ్య గౌడ్, కార్యదర్శిగా తాళ్లపల్లి తిరుపతి గౌడ్, సభ్యులుగా న్యాలపట్ల గౌరయ్య గౌడ్, తాళ్లపల్లి రాజు గౌడ్, సుధగోని శ్రీనివాస్ గౌడ్, న్యాలపట్ల శ్రీనివాస్ గౌడ్ , న్యాలపట్ల తిరుపతి గౌడ్ , గాజుల లక్ష్మణ్ గౌడ్ , గుండ మల్లేశం గౌడ్ , బట్టు మునిరాజ్ గౌడ్ , జాగిరి శ్రీనివాస్ గౌడ్ లను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ కార్యక్రమం లో న్యాలపట్ల లక్ష్మణ్ గౌడ్, తాళ్లపల్లి శ్రీనివాస్ గౌడ్, నేలపట్ల కనకయ్య గౌడ్ మాజీ ఎంపిటిసి, న్యాలపట్ల పర్శరాం గౌడ్, తాళ్లపల్లి బొందయ్య గౌడ్, గుండ శ్రీనివాస్ గౌడ్, న్యాలపట్ల తిరుపతి గౌడ్,సుధగోని ఎల్లయ్య గౌడ్, తాళ్లపల్లి లక్ష్మయ్యగౌడ్, తాళ్లపల్లి చిన్న రాజయ్య గౌడ్, నేలపట్ల చిన్న రాజయ్య గౌడ్, న్యాలపట్ల పెద్ద రాజయ్య గౌడ్, సుధగోని శేఖర్ గౌడ్, గాజుల వర్ధన్ గౌడ్, గాజుల శివాజీ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.




# ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించాలి

- మౌలిక వసతులు, వైద్య పరికరాలు, ఫర్నిచర్, పవర్ బ్యాక్ అప్ ల,ఏర్పాటు కు ప్రతిపాదనలు సిద్ధం చేయాలి
- పిహెచ్సి భవనాల సివిల్ పనుల మరమ్మత్తులు వెంటనే చేపట్టాలి
- పెద్ద లింగాపూర్ & చందుర్తి పి.హెచ్.సి. భవనాలను త్వరలో ప్రారంభానికి సిద్ధం చేయాలి.
- ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల పని తీరు పై సంబంధిత అధికారులతో సమీక్ష నిర్వహించిన జిల్లా కలెక్టర్

**రాజన్న సిరిసిల్ల:(ప్రజా భూమి) :**

జిల్లాలోని పి.హెచ్.సిల ద్వారా ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించాలని జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝ అన్నారు. శుక్రవారం జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝ సమీకృత జిల్లా కలెక్టరేట్ లోని మినీ సమావేశ మందిరంలో ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల పని తీరు, వాటి సమస్యలు, సిబ్బంది కొరత వంటి పలు అంశాలపై సంబంధిత అధికారులతో సమీక్ష నిర్వహించారు.రాజన్న సిరిసిల్ల జిల్లాలో ఉన్న 2 అర్బన్ ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలు, 13 పి.హెచ్.సి లు, వాటి పరిధిలో గల సమస్యలు, అవసరమైన మౌలిక వసతులు, జెనరేటర్ , సివిల్ పనుల మరమ్మతులు, ప్రజలకు అందిస్తున్న వైద్య సేవలు, ఔట్ పేషెంట్ వివరాలు, మిషన్ ఇంద్ర ధనుష్, గర్భిణీ మహిళల ఏ.ఎన్.సి రిజిస్ట్రేషన్, ఎన్.సి.డి సర్వే పై జిల్లా కలెక్టర్ పి.హెచ్.సి వారిగా సమీక్షిస్తూ అధికారులకు పలు సూచనలు, ఆదేశాలు జారీ చేశారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝ మాట్లాడుతూ పి.హెచ్.సి లలో అవసరమైన మౌలిక వసతులు, వైద్య పరికరాలు, ఫర్నిచర్, పవర్ బ్యాక్ అప్ , యు.పి.ఎస్.ప్రతిపాదనలు తయారు చేసి సమర్పించాలని క్రమ పద్ధతి ప్రకారం మంజూరు చేయడం జరుగుతుందని అన్నారు. మన ఆసుపత్రులకు వచ్చే రోగులకు మెరుగైన వైద్య సేవలు అందించాలని కలెక్టర్ తెలిపారు. పి.హెచ్.సి లు, సబ్ సెంటర్ల పరిధిలో ఔట్ పేషెంట్ సంఖ్య పెంచాలని , పెద్ద లింగాపూర్ మరియు చందుర్తి పి.హెచ్.సి. భవనాలను త్వరలో ప్రారంభానికి సిద్ధం చేయాలని తెలిపారు. జిల్లా కేంద్రంలో ఉన్న డయాగ్నస్టిక్ హబ్ ను వినియోగించుకోవాలని, రోగులకు అవసరమైన వైద్య పరీక్షలు డయాగ్నస్టిక్ హబ్ ద్వారా చేయాలని కలెక్టర్ సూచించారు. డెంగ్యూ ,మలేరియా మొదలగు నిర్ధారణ పరీక్షలను అవసరమైన రోగులకు ఉచితంగా చేయాలని కలెక్టర్ పేర్కొన్నారు.ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిధిలోని గర్భిణీ స్త్రీల గుర్తింపు, ఏ.ఎన్.సి రిజిస్ట్రేషన్ 100 శాతం జరగాలని, గర్భిణీ మహిళలు తప్పనిసరిగా టీకాలు తీసుకునేలా చూడాలని, మిషన్ ఇంద్రధనస్సు కార్యక్రమం కింద పిల్లలకు పూర్తి స్థాయి టీకాల వ్యాక్సినేషన్ పూర్తి కావాలని అన్నారు. ఆసుపత్రిలో వైద్యులు సకాలంలో విధులకు హాజరు కావాలని అన్నారు. వ్యాక్సిన్ భద్రత అంశంలో నిర్దిష్ట ప్రమాణాలను పాటించాలని కలెక్టర్ తెలిపారు. ఆసుపత్రిలో పారిశుధ్య నిర్వహణ పట్ల ప్రత్యేక శ్రద్ధ వహించాలని, పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని కలెక్టర్ ఆదేశించారు.ఈ సమావేశంలో జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి, వసంతరావు, ప్రోగ్రామ్ అధికారులు, మెడికల్ ఆఫీసర్లు, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## గన్నేరువరం మండలంలో తూనికలు
# కొలతల శాఖ అధికారుల దాడులు



**ధాన్యం కొనుగోలు కమీషన్ ఏజెంటు ను పట్టుకున్న అధికారులు**
**20 వేలు జరిమానా విధింపు**



**ప్రజాభూమి ప్రతినిధి, గన్నేరువరం :**

మండలం గునుకుల కొండాపూర్ గ్రామంలో తూకంలో మోసంతో ఒక రైతు వద్ద వరి ధాన్యం కొనుగోలు చేస్తుండగా కమిషన్ ఏజెంటును తూనికలు కొలతల శాఖ జిల్లా అధికారులు పట్టుకున్న ఘటన ఆలస్యంగా వెలుగులోకి వచ్చింది. అదే గ్రామానికి చెందిన ఓ కమీషన్ ఏజెంటు ఒక రైతు నుంచి తూకంలో మోసం చేస్తూ ధాన్యం కొనుగోలు చేస్తున్నట్లు గురువారం సమాచారం రావడంతో తన సిబ్బందితో కలిసి గ్రామానికి చేరుకున్నట్లు తూనికలు కొలతల శాఖ జిల్లా అధికారి రూపేష్ తెలిపారు. ఘటన ప్రదేశంలో 20 కిలో బాటు ను పరిశీలించగా దాని కింది భాగంలో కిలోన్నర ఉండే ఇనుప వస్తువును అమర్చినట్లు గుర్తించామని తెలిపారు. ఆ బాటు ను స్వాధీనం చేసుకుని సంబంధిత వ్యక్తిపై కేసు నమోదు చేశామని, అలాగే 20 వేలు జరిమానా సైతం విధించడం జరిగిందన్నారు. ఇలాంటి మోసాలపై వెంటనే సమాచారం ఇస్తే తగిన చర్యలు తీసుకోవడం జరుగుతుందని అధికారి రూపేష్ తెలిపారు.



## మానవత్వం చాటుకున్న మోడల్ స్కూల్ విద్యార్థులు

**ప్రజాభూమి ప్రతినిధి, ఇల్లంతకుంట:**

మండలం వల్లంపట్ల గ్రామానికి చెందిన నాయిని రాజారాం,దేవేంద్ర దంపతులకు ఇద్దరు కూతుర్లు ఒక కొడుకు, సంవత్సరం క్రిందట రాజారాం దుబాయిలో లేబర్ పని చేసుకుంటూ మృతి చెందాగా, దేవేంద్ర క్యాన్సర్ తో అదే రోజు చనిపోయినది. వీరి కుమారుడు వంశీ చెల్లెళ్ల పోషణ చూసుకుంటున్నాడు, అనారోగ్యం కారణంగా వంశీ గౌడ్ కూడా చనిపోయారు, 10 సంవత్సరాల వయసులో తల్లిదండ్రులను తోడబుట్టిన అన్నను కోల్పోయి నిరాశ, నిస్పృహలతో వున్న నాయిని స్పందనకు కందికట్కూ ర్ గ్రామం మోడల్ స్కూల్లో చదువుతున్నటువంటి విద్యార్థులు , సట్టాల మహేష్ 2000 రూపాయలు ఆర్థిక సాయం అందజేశారు.




## 21వ అఖిల భారత పశు గణన పోస్టర్ ను ఆవిష్కరించిన జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝ

**ప్రజాభూమి ప్రతినిధి, రాజన్న సిరిసిల్ల :**

21 వ అఖిల భారత పశు గణన - తెలంగాణ కార్యక్రమం లో భాగంగా శుక్రవారం రాజన్న సిరిసిల్ల కలెక్టరేట్ లో జిల్లా కలెక్టర్ 21 వ అఖిల భారత పశు గణన తెలంగాణ గోడ పత్రిక ని జిల్లా కలెక్టర్ ఆవిష్కరించారు.21వ అఖిల భారత పశు గణన 25 అక్టోబర్ 2024 నుండి 28 ఫిబ్రవరి 2025 వరకు నిర్వహించబడుతుందనీ, పశు గణన డిజిటల్ ప్లాట్ ఫారమ్ (భారత్ పశుదాన్ పోర్టల్ )లో పశు గణన జరుగుతుందనీ అధికారులు వివరించారు. ఎన్యూమరేటర్ల పనిని మండల స్థాయిలో సూపర్‌వైజర్లు పర్యవేక్షిస్తారని , దీని కోసం ఆ మండలానికి చెందిన వెటర్నరీ అసిస్టెంట్ సర్జన్‌లకు బాధ్యతలు అప్పగిస్తున్నమన్నారు . జిల్లా స్థాయిలో జిల్లా నోడెల్ అధికారి పర్యవేక్షిస్తారన్నారు. పశు గణన ద్వారా పశువులు, గేదెలు, గొర్రెలు, మేకలు, పందులు మరియు మరిన్నింటితో సహా గ్రామీణ, పట్టణ ప్రాంతాల్లోని పశువులు, కోళ్ల సంఖ్యను గణన లెక్కిస్తుందన్నారు. ఇది పశువుల వయస్సు, లింగం మరియు జాతికి సంబంధించిన డేటాను కూడా సేకరిస్తుందన్నారు .

ఈ కార్యక్రమలో అదనపు కలెక్టర్ ఖీమ్యా నాయక్, జిల్లా పశు సంవర్ధక శాఖ అధికారి డాక్టర్ రవీందర్ రెడ్డి , ఈ.డి.ఎస్సి కార్పొరేషన్ స్వప్న , పశు వైద్య అధికారులు పాల్గొన్నారు .




## పెండింగ్ లో ఉన్న స్కాలర్షిప్ ఫీజు రియంబర్స్మెంట్ విడుదల చేయాలి

**ప్రజాభూమి ప్రతినిధి, ముస్తాబాద్:**

మండల కేంద్రంలో ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో స్కాలర్షిప్ విడుదల చేయాలి అంటూ ఎమ్మార్వో కి వినతిపత్రం ఇవ్వడం జరిగింది గత ఐదు సంవత్సరాలుగా స్కాలర్షిప్ ఫీజు రియంబర్స్మెంట్ విడుదల చేయనటువంటి పరిస్థితి రాష్ట్రంలో ఏర్పడుతుంది ఈరోజు ప్రభుత్వాలు మారినా కానీ ఈరోజు విద్యార్థి భవిష్యత్తును మాత్రం ఏమాత్రం కూడా మార్పు లేనటువంటి పరిస్థితి ఏముంది మరి గతంలో సీఎం రేవంత్ రెడ్డి స్కాలర్షిప్ ఫీజు రీయింబర్స్మెంట్ విడుదల చేస్తామని మీడియా ముఖంగా మాట్లాడి మాటలకే పరిమితం అయిపోవడం ఇది సిగ్గుచేటు తక్షణమే పెండింగ్లో ఉన్నటువంటి స్కాలర్షిప్ 8300 కోట్ల రూపాయల స్కాలర్షిప్ అదేవిధంగా పెరిగిన ధరలకు అనుకూలంగా స్కాలర్షిప్ విడుదల చేయాలి అని భారత విద్యార్థి ఫెడరేషన్ ఎస్ఎఫ్ఐ గా డిమాండ్ చేస్తా ఉన్నాం లేని పక్షంలో విద్యార్థుల అంతా ఒకటి చేసి ఉద్యమాలకు పిలుపునిస్తామని ఈ సందర్భంగా హెచ్చరించడం జరుగుతా ఉంది ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ మండల నాయకులు బండి ప్రణయ్ మరియు విద్యార్థులు పాల్గొనడం జరిగింది.

# నొప్పులకు ఆధునిక పద్ధతులతో చికిత్సలు : డా. నాగలక్ష్మి

- దీర్ఘకాలిక, తీవ్రమైన నొప్పులపై కిమ్స్ ఆస్పత్రిలో వర్క్‌షాప్
- రెండు రోజుల పాటు కిమ్స్ లో
- మూడో రోజు ఉస్మానియా మెడికల్ కాలేజ్ లో
- కెడవర్ పైన శిక్షణ



**సికింద్రాబాద్ ప్రతినిధి, ప్రజాభూమి :**

మారుతున్న చికిత్స విధానాలతో వైద్యరంగంలో ఎన్నో మార్పులు వస్తున్నాయి. దీర్ఘకాలిక, తీవ్రమైన నొప్పికి చికిత్స చేయడంలో వస్తున్న ఆధునిక పద్ధతులపై మత్తు మందు వైద్య నిపుణులు, పెయిన్ ఫిజిషియన్ల కోసం కిమ్స్ ఆస్పత్రిలోని డిపార్ట్‌మెంట్ ఆఫ్ పెయిన్ మెడిసిన్ అండ్ ఎనస్థీషియాలజీ ఆధ్వర్యంలో మూడురోజుల పాటు వర్క్‌షాప్ నిర్వహించారు. నొప్పి నివారణకు అందుబాటులో ఉన్న చికిత్స విధానాలపై వైద్య నిపుణులను అప్‌డేట్ చేయడం, రోగులవారీగా ఎవరికి అవసరమైన నొప్పి నివారణ పద్ధతులు వారికే అందజేసేలా శిక్షణ ఇవ్వడం ఈ వర్క్‌షాప్ లక్ష్యం. ఈ సందర్భంగా డిపార్ట్‌మెంట్ ఆఫ్ ఎనస్థీషియాలజీ హెచ్ఓడీ డాక్టర్ నరేష్‌కుమార్ రెడ్డి మాట్లాడుతూ.... “పెరిఆపరేటివ్ సెటప్, దీర్ఘకాలిక నొప్పినివారణ క్లినిక్‌లలో.. నొప్పిని సమర్థంగా తొలగించడానికి అల్ట్రాసౌండ్, ఫ్లూరోస్కోపీల విస్తృత వాడకంపై మేం ప్రధానంగా దృష్టిపెట్టాం. అవగాహన పెంపొందించడానికి, విజ్ఞానం చేరవేయాడానికి మేం ఒక ప్లాట్‌ఫాం సృష్టించడానికి ఈ అవకాశాన్ని ఉపయోగించుకున్నాం. అనుభవజ్ఞులైన మా ఫ్యాకల్టీ నుంచి రియల్‌టైం ఇమేజింగ్ పద్ధతుల గురించి నేర్చుకోడానికి హాజరైనవారికి ఒక అవకాశం లభించింది” అని చెప్పారు. ఈ కార్యక్రమాన్ని కిమ్స్ గ్రూప్ ఆఫ్ హాస్పిటల్స్ సిఎండి డాక్టర్. భాస్కర్ రావు జ్యోతి ప్రజ్వలన చేసి ప్రారంభించారు. రాష్ట్రంలోను, రాష్ట్రం వెలుపల ఉన్న అనుభవజ్ఞులైన ఫ్యాకల్టీతో ఈ వర్క్‌షాప్‌ను ఎనస్థీషియాలజీ విభాగాధిపతి డాక్టర్ నరేష్‌కుమార్ రెడ్డి, నేతృత్వంలో కన్సల్టెంట్ పెయిన్ ఫిజిషియన్ డాక్టర్ నాగలక్ష్మి పట్నాల మరియు ఉస్మానియా మెడికల్ కాలేజ్ అనస్థీషియాలజీ విభాగం నుండి అసోసియేట్ ప్రొఫెసర్ డాక్టర్. శ్రీదేవి నిర్వహించారు. ఈ సందర్భంగా డాక్టర్ నాగలక్ష్మి మాట్లాడుతూ.... “విజ్ఞానాన్ని పంచుకోవడం, శిక్షణ అందించడానికి ఒక వేదికను ఏర్పాటు చేయడానికి కిమ్స్ ఆస్పత్రి సిదంగా ఉన్నాం. రోజువారీ చికిత్సలు చేయడంతో పాటు, శిక్షణ అవకాశాలు కల్పించడానికి మేం ఎప్పుడూ కట్టుబడి ఉన్నాం. తీవ్రమైన, దీర్ఘకాలిక నొప్పి నివారణ చికిత్స వల్ల నొప్పి తగ్గుతుంది, ఫలితంగా పనితీరు మెరుగుపడి, జీవన నాణ్యత పెరుగుతుంది. సాధారణ చికిత్స విఫలమైనప్పుడు, శస్త్రచికిత్స చేయించుకోవడం కుదరనప్పుడు అవి ఉపయోగపడతాయి. ఫ్లూరోస్కోపీ, అల్ట్రాసౌండ్ తో రియల్ టైమ్ ఇమేజింగ్ చికిత్సలో భద్రత, సమర్థతను పెంచుతుంది” అని వివరించారు. రెండు రోజుల పాటు కిమ్స్ ఆస్పత్రిలో వర్క్ షాప్ నిర్వహిస్తున్నామని, మూడో రోజు ఉస్మానియా మెడికల్ కాలేజ్ లో కెడవర్ మీద శిక్షణ చేస్తారని వెల్లడించారు. “ఈ వర్క్ షాప్ అనస్థీషియాలజిస్టులు, పెయిన్ ఫిజిషియన్ల విద్యా అవసరాలను తీర్చడానికి ఉపయోగపడుతుంది. నరాలను గుర్తించడంలో రియల్ టైమ్ ఇమేజింగ్ ను అల్ట్రాసౌండ్ అందిస్తుంది. తీవ్రమైన గాయాలైనప్పుడు నొప్పినివారణ పద్ధతులు అందించడానికి, పెరిఆపరేటివ్ ఎనల్జీసియాకు ఇది ఉపయోగపడుతుంది. హైరిస్క్ ఉన్న పేషెంట్లలో జనరల్ ఎనస్థీషియాకు ఇది మంచి ప్రత్యామ్నాయం. వెన్నునొప్పి, న్యూరోపతిక్ నొప్పి, కేన్సర్ నొప్పి లాంటి దీర్ఘకాల సమస్యలు సంప్రదాయ వైద్యంతో తగ్గవు. వాటిని పెర్క్యుటేనియస్ చికిత్సలతో సమర్థవంతంగా నయం చేయొచ్చు. ఫ్లూరోస్కోపీ, అల్ట్రాసౌండ్ ఉపయోగించడం వల్ల భద్రత పెరుగుతుంది. ఈ వర్క్ షాప్ తీవ్రమైన, దీర్ఘకాలిక నొప్పి చికిత్సలతో గురించి కెడావర్, వాలంటీర్ల రియల్‌టైం ఇమేజింగ్ ద్వారా అవసరమైన సెషన్లతో తగిన అనుభవాన్ని అందిస్తుంది” అని ఆమె అన్నారు.

## కొనుగోలు కేంద్రాన్ని పరిశీలించిన
# అడిషనల్ కలెక్టర్ శ్రీనివాస్ రెడ్డి



**ప్రజాభూమి ప్రతినిధి, బెజ్జంకి:**

బెజ్జంకి మండలంలోని బెజ్జంకి ఏఎంసి వరి ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని అడిషనల్ కలెక్టర్ రెవెన్యూ శ్రీనివాస్ రెడ్డి పరిశీలించారు.రైతుల ధాన్యాన్ని తేమశాతం పరిశీలించి,రైతులు కొనుగోలు కేంద్రాల్లో మాత్రమే విక్రయించి ప్రభుత్వం నిర్ణయించిన మద్దత్తు ధర పొందాలని తెలిపారు.వీరితో డిఆర్డీఓ జయదేవ్ ఆర్య,ఏఎంసి చైర్మన్ పులి కృష్ణ,తహసిల్దార్ శ్రీనివాస్ రెడ్డి,ఎంపీడీవో ప్రవీణ్, ఏపిఎం నర్సయ్య, సిసి సారయ్య ,రైతులు కలరు.



# సర్వేలతో ముందడుగు

ప్రజాభూమి ప్రతినిధి, సిద్దిపేట:

జాతీయరహదారులతో ప్రధానంగా దూరప్రాంతాలకు రవాణా వ్యవస్థ మెరుగవుతుంది. తద్వారా ఆర్థికాభివృద్ధికి దోహదపడుతుంది. ఇందుకు కేంద్ర ప్రభుత్వం జాతీయ రహదారులను కొత్తగా ప్రతిపాదించడం లేదా ఉన్నవాటి పొడవును విస్తరించడం చేస్తోంది. ఈ క్రమంలోనే ఐదేళ్ల క్రితం కేంద్ర ప్రభుత్వం సూర్యాపేట సిరిసిల్ల పట్టణాల మధ్య 184 కిలోమీటర్ల రోడ్డును '365బీ' సంఖ్యతో జాతీయ రహదారిగా ప్రకటించింది. అప్పటి నుంచి విడతల వారీగా ఈ రహదారి విస్తరణ పనులు నిర్వహిస్తున్నారు. పూర్తిస్థాయి నిధులు విడుదలైతే వేగం పుంజుకోనున్నాయి. ప్రధానంగా భూసేకరణ సమస్య కొలిక్కి వస్తే ముందడుగు పడనుంది. ఇప్పటికే మెదక్‌ఎల్కతుర్తి జాతీయ రహదారి పనులు దుబ్బాక, సిద్దిపేట, హుస్నాబాద్ ప్రాంతాల్లో వేగంగా కొనసాగుతున్నాయి.

**గుర్తించిన 25 మలుపులు**

జాతీయ రహదారి విస్తరణలో భాగంగా మొదటి విడతలో సూర్యాపేట నుంచి జనగామ వరకు నాలుగు వరుసల రహదారిని నిర్మించారు. రెండో విడతగా జనగామ నుంచి చేర్యాల మీదుగా దుద్దెడ క్రాస్ రోడ్డు వరకు విస్తరణ పనులు సాగుతున్నాయి. రెండో విడతలో 46 కిలోమీటర్ల రహదారి. సుమారు రూ.400 కోట్లతో చేపట్టారు. ఇక మూడో విడతగా సిద్దిపేట నుంచి సిరిసిల్ల వరకు 36 కిలోమీటర్ల రోడ్డును విస్తరించేందుకు అధికారులు ఏర్పాట్లు చేస్తున్నారు. సిద్దిపేటసిరిసిల్ల మధ్య 25 చోట్ల ప్రమాదకర మలుపులున్నట్లు గుర్తించిన అధికారులు అవి లేకుండా ప్రణాళిక (డీపీఆర్) సిద్ధం చేశారు. దీనికి రూ.1,100 కోట్ల అంచనాతో ప్రతిపాదించగా ప్రభుత్వం అనుమతి ఇచ్చింది. ఈ నిర్మాణం పూర్తయితే 365బీ జాతీయ రహదారి కొత్తరూపును సంతరించుకోనుంది. ప్రముఖ పుణ్యక్షేత్రాలైన వేములవాడ, కొమురవెల్లి దేవస్థానాలకు వెళ్లే భక్తులకు ఎంతో ప్రయోజనం కలుగనుంది.



# విద్యార్థులు క్రీడల్లో రాణించాలి

- ఇష్టంతో సాధన చేస్తే గెలుపు కష్టం కాదు
- భవిష్యత్ విజయాలకు ఈ క్రీడోత్సవాలు పునాది కావాలి
- జిల్లాస్థాయి గురుకుల క్రీడా పోటీల ముగింపు కార్యక్రమంలో ఎమ్మెల్యే డాక్టర్ కవ్వంపల్లి

ప్రజాభూమి ప్రతినిధి, తిమ్మాపూర్:

ఆటల పట్ల ఇష్టాన్ని పెంచుకుంటే ఆ క్రీడల్లో రాణించడం కష్టమేమీ కాదని మానకొండూర్ శాసనసభ్యుడు డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ అన్నారు. తిమ్మాపూర్ మండల కేంద్రంలోని మహాత్మా జ్యోతీరావు పూలే గురుకుల పాఠశాలలో నిర్వహిస్తున్న 202425 జిల్లా స్థాయి క్రీడా పోటీల ముగింపు కార్యక్రమానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరై విజేతలకు బహుమతులు అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ మాట్లాడుతూ ఆటల పోటీల్లో విజేతులుగా నిలిచిన వారు సంతోషంగా ఉండటం సహజమే కాని ఓటమికి కుంగిపోకూడదని, సాధన చేస్తూ ప్రయత్నిస్తే గెలుపును సొంతం చేసుకోవచ్చన్నారు.



ఇక ముందు ఆడబోయే క్రీడల్లో విజయాలు సాధించేందుకు గురుకుల విద్యార్థులకు ఈ క్రీడోత్సవాలు పునాది కావాలని ఆయన ఆకాంక్షించారు. ఆటంటేనే గెలుపుఓటములని, ఆటల పోటీల్లోనే సత్తా చాటుకునే అవకాశం ఉంటుందన్నారు. క్రీడల్లో రాణించేందుకు ఈ తరహా క్రీడా పోటీలు దోహదపడతాయని ఆయన పేర్కొన్నారు. అభిరుచి గల క్రీడల్లో రాణింపునకు నిరంతర సాధన అవసరమన్నారు. జట్టుగా ఆడే ఆటల్లో సామూహిక ప్రతిభను ప్రదర్శించాల్సి ఉంటుందని, ఆ దిశగా జట్టు సభ్యులంతా కృషి చేయాల్సిన అవసరం ఉందని ఆయన పేర్కొన్నారు. నాయకత్వ లక్షణాలను పెంపొందించుకునేందుకు దోహదపడే క్రీడల పట్ల విద్యార్థులు ఆసక్తికనబర్చాలని కోరారు.దేశానికి క్రీడల్లో పతకాలు తెచ్చిపెట్టిన పీ.టీ ఉష లాంటి గొప్పవారు ఎంతో మంది ఉన్నారని, అలాంటి వారిని స్ఫూర్తిగా తీసుకోవాలని ఆయన క్రీడాకారులను కోరారు. పతకాల పట్టికలో మన ఘనతను చాటుకోవాల్సిన అవసరం ఉందని, అందుకే కాంగ్రెస్ ప్రభుత్వం క్రీడలను ప్రోత్సహిస్తున్నదని, అందులో భాగంగానే స్పోర్ట్స్ స్కూళ్లను ప్రారంభిస్తున్నదని ఎమ్మెల్యే తెలిపారు. ఈ క్రీడల్లో విజతలు నిలిచిన ఆటగాళ్లను, క్రీడోత్సవాల నిర్వాహకులను ఈ సందర్భంగా ఆయన అభినందించారు.



# రైతులు ధాన్యాన్ని కొనుగోలు కేంద్రాల్లో నే విక్రయించాలి

ప్రజా భూమి ప్రతినిధి, బెజ్జంకి:

బెజ్జంకి మండలంలోని గాగిల్లాపూర్,ముత్తన్నపేట, బెజ్జంకి క్రాసింగ్,గుగ్గిళ్ళ,రేగులపల్లి,చీలాపూర్,పెరకబండ,గుండారం,కల్లేపల్లి గ్రామాల్లో ప్యాక్స్, ఐకేపీ ఆధ్వర్యంలో వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలని మానకొండూరు శాసనసభ్యులు డా. కవ్వంపల్లి సత్యనారాయణ,ప్యాక్స్ చైర్మన్ తన్నీరు శరత్ రావు లతో కలిసి ప్రారంభించారు.రైతులు తమ ధాన్యాన్ని ప్రభుత్వం ఏర్పాటు చేసిన కొనుగోలు కేంద్రాల్లో మాత్రమే తమ ధాన్యాన్ని విక్రయించాలని, దళారులకు అమ్మి మోసపోవద్దని,ఏ గ్రేడ్ ధర 2320, కామన్ గ్రేడ్ 2300 ప్రభుత్వం మద్దతు ధర నిర్ణయించిందని, అదేవిధంగా సన్న వడ్లకు 500 బోనస్ కూడా ఇవ్వడం జరుగుతుందని,గుగ్గిళ్ల లో కొనుగోలు కేంద్రానికి స్థలం కావాలని మాజీ సర్పంచ్ చెప్యాల శ్రీనివాస్ కోరగా,వచ్చే సారికి కేటాయించిన స్థలంలోనే కొనుగోలు కేంద్రం నిర్వహిస్తామని హామీ ఇచ్చారు.అనంతరం మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో సీఎం సహాయనిది చెక్కులను లబ్ధిదారులకు పంపిణీ చేశారు.ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు ఒగ్గు దామోదర్,కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు ముక్కిస రత్నాకర్ రెడ్డి,ఏఎంసీ చైర్మన్ పులి కృష్ణ,వైస్ చైర్మన్ చిలివేరు శ్రీనివాస్ రెడ్డి,మాజీ మండల అధ్యక్షులు చెప్యాల శ్రీనివాస్ రెడ్డి, తహసిల్దార్ శ్రీనివాస్ రెడ్డి, ఎంపీడీవో ప్రవీణ్,ఏపిఎం నరసయ్య,ప్యాక్స్,ఏఎంసి డైరెక్టర్ లు,నాయకులు శానాగొండ శ్రవణ్,అయిలేని శ్రీనివాస్,జెల్ల ప్రభాకర్,కర్రావుల శంకర్,వడ్లూరి పర్శరాములు,బోనగం రమేష్,జంగిడి సంజీవ రెడ్డి,కొంకటి రాములు,తిప్పారవేని బాబు,తులిశాల రాజశేఖర్,బోయిని ప్రశాంత్, గుగ్గిళ్ల మధు,సిసి లుసారయ్య,తిరుపతి,పద్మ,రైతులు పాల్గొన్నారు.



# గౌడ సంఘం నూతన కార్యవర్గానికి ఘన సన్మానం

ప్రజా భూమి ప్రతినిధి, గన్నేరువరం:

గన్నేరువరం మండల పరిధిలోని గునుకుల కొండాపూర్ లోని గౌడ సంఘం నూతన కార్యవర్గంను ఎన్ను కున్నారు.అధ్యక్షుడిగా న్యాలపట్ల రమేష్ గౌడు, ఉపాధ్యక్షుడుగా తాల్లపెల్లి రవికుమార్ గౌడ్, కోశాధికారిగా తాల్లపెల్లి పెద్ద రాజయ్య, ప్రధాన కార్యదర్శి, కార్యదర్శులు గా న్యాలపట్ల రవి గౌడ్, తాల్లపెల్లి తిరుపతి గౌడ్ మరియు ఇతర సభ్యులను ఎన్నుకున్నారు. శుక్రవారం పలువురు నాయకులు వారిని శుభాకాంక్షలు తెలిపి, శాలువాతో ఘనంగా సన్మానించారు. సన్మానించిన వారిలో సిపిఎస్ ఉద్యోగుల సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి హన్మండ్ల భాస్కర్, స్ఫూర్తి యూత్ క్లబ్ వ్యవస్థాపక అధ్యక్షుడు సుధగోని లక్ష్మణ్ గౌడ్, గుండ శ్రీనివాస్ గౌడ్, న్యాలపట్ల తిరుపతి గౌడ్, న్యాలపట్ల రవిగౌడ్, గుడెల్లి కనకయ్య, కొరివి నర్సయ్య ,తదితరులు పాల్గొన్నారు.



# చన్నీళ్ల స్నానం.. వణికిస్తున్న చలి

## సమస్య వలయంలో వసతి గృహాలు

ప్రజా భూమి ప్రతినిధి, రాజన్న సిరిసిల్ల, :

వసతి గృహాల్లో సౌకర్యాలు లేక విద్యార్థులు అవస్థలు పడుతున్నారు. ప్రస్తుతం చలి కావడంతో పిల్లలు పడుతున్న బాధలు వర్ణణాతీతం. కొన్ని చోట్ల కనీసం దుప్పట్లు ఇవ్వలేదు. చలిలో చన్నీళ్లతో స్నానం చేస్తుండటంతో వణుకుతున్నారు. అయినా అధికారులు పట్టించుకోకపోవడంపై విమర్శలు వ్యక్తమవుతున్నాయి.

**ఇల్లంతకుంటలో :** మండల కేంద్రంలోని ఎస్సీ బాలుర వసతి గృహం అద్దె భవనంలో కొనసాగుతుంది. చలికాలం కావడంతో ప్రభుత్వం దుప్పట్లు అందజేసినా వెంటిలేటర్ల నుంచి చలివేస్తుందని విద్యార్థులు వాపోతున్నారు. ఉదయం చన్నీళ్లతో స్నానం చేయాల్సిన పరిస్థితి ఏర్పడింది. కిటికీలకు జాలీలు కూడా లేవు. తెల్లవారుజామున చలి ఎక్కువగా వస్తుందని విద్యార్థులు తెలిపారు.

**జిల్లాలోని వసతి గృహాల వివరాలు**

**సిరిసిల్లలో:** జిల్లాలో మొత్తం 9 బీసీ వసతి గృహాలు ఉన్నాయి. వీటిలో ప్రీ మెట్రిక్ 3 నుంచి 5వ తరగతి వరకు అయిదు ఉండగా, వీటిలో 214 మంది విద్యార్థులు ఉంటున్నారు. పోస్ట్ మెట్రిక్, ఇంటర్మీడియట్ నుంచి పీజీ వరకు నాలుగు వసతి గృహాలు ఉండగా 355 మంది చదువుకుంటున్నారు. ఎస్సీ వసతి గృహాలు ప్రీ మెట్రిక్ 9 ఉండగా 484 మంది, పోస్ట్ మెట్రిక్ వసతి గృహాలు 3 ఉండగా 230 మంది ఉన్నారు. ఎస్టీ ప్రీ మెట్రిక్ హాస్టల్ ఒకటి ఉంది. ఇందులో 37 మంది ఉంటున్నారు.

**తెరలు తొలగిపోతున్నా...**

గంభీరావుపేటలో: మండల కేంద్రంలోని ఎస్సీ బాలుర వసతి గృహంలో 55 మంది విద్యార్థులు ఉన్నారు. వార్డెన్ లేకపోవటంతో ఎస్సీ బాలికల వసతి గృహం వార్డెన్ వసంతకు బాధ్యతలను అప్పగించారు. చలికాలం కావటంతో ముందస్తుగానే విద్యార్థులకు దుప్పట్లు అందించారు. దోమలు రాకుండా కిటికీలకు ఏర్పాటు చేసిన తెరలు తొలగిపోతున్నాయి. విద్యుత్తు వైర్లు సక్రమంగా లేవు. వదులు తీగలతో ప్రమాదకరంగా మారాయి. తెరలను ఏర్పాటు చేయాలని కోరుతున్నారు. దీనిపై వార్డెన్‌ను వివరణ కోరగా కోతుల బెడద తీవ్రంగా ఉందని, కోతులు తెరలను తొలగిస్తున్నాయని తెలిపారు.

**దుప్పట్లు ఏవి?**

**కోనరావుపేటలో:** మండల కేంద్రంలోని గిరిజన ఆశ్రమ బాలుర పాఠశాల, వసతి గృహంలో 96 మంది ఉంటున్నారు. సుమారు 35 మంది విద్యార్థులకు మంచాలు లేవు. దీంతో కిందనే నిద్రిస్తున్నారు. పాఠశాల పునఃప్రారంభం తరవాత బెడ్‌షీట్లు, కార్పెట్లు అందించారు. చలికాలం ప్రారంభమైంది. స్వెట్టర్లు, దుప్పట్లు అందించాల్సి ఉన్నా నేటికీ అందలేదు. దీంతో విద్యార్థులు అందుబాటులో ఉన్న బెడ్‌షీట్లు, చద్దర్లు కప్పుకుంటున్నారు.

**కొత్తవి ఏర్పాటు చేయక...**

**ముస్తాబాద్‌లో:** మండల కేంద్రంలో సాంఘిక సంక్షేమ గురుకుల (బాలుర) పాఠశాల, కళాశాల ఉన్నాయి. అందులో అయిదు నుంచి 10వ తరగతి వరకు 469 మంది విద్యార్థులు ఉంటున్నారు. ఇంటర్మీడియట్ ప్రథమ, ద్వితీయ సంవత్సరం విద్యార్థులు 126 మంది ఉన్నారు. గురుకుల పాఠశాల, కళాశాల భవనాలకు మొత్తం 98 కిటికీలు ఉండగా 36 కిటికీల జాలీలు దెబ్బతిన్నాయి. కొత్తవాటిని ఏర్పాటు చేస్తే చలి రాకుండా ఉంటుంది. దీనిపై ప్రిన్సిపల్ ఉదయ్‌కుమార్‌ను వివరణ కోరగా జాలీల ఏర్పాటు కోసం ఉన్నతాధికారులకు నివేదించినట్లు పేర్కొన్నారు. కళాశాల ల్యాబ్‌ల కోసం గదుల కొరత ఉండగా రూ.కోటి వ్యయంతో భవన నిర్మాణ పనులను ప్రారంభించినట్లు తెలిపారు.



**అన్ని సౌకర్యాలు కల్పిస్తున్నాం**

వసతి గృహాల్లో విద్యార్థులకు అన్ని సౌకర్యాలు కల్పిస్తున్నాం. ప్రస్తుతం జిల్లాలో 9 బీసీ వసతి గృహాలు ఉండగా వీటిలో 6 ప్రభుత్వ, 3 ప్రైవేట్ భవనాల్లో నిర్వహిస్తున్నాం. ప్రైవేట్ వసతి గృహాలకు గత కొన్ని నెలలుగా అద్దె విడుదల చేయలేదు. వాటిలో చిన్న చిన్న మరమ్మతులు ఉంటే యజమానులు చేయిస్తున్నారు. పెద్దవి అయితే అద్దె చెల్లిస్తేనే చేస్తామంటున్నారు.




# సైబర్ నేరాలపై ప్రజలు అప్రమత్తంగా ఉండాలి

ప్రజా భూమి ప్రతినిధి, బెజ్జంకి:

బెజ్జంకి మండలంలోని లక్ష్మీపూర్ గ్రామంలో పోలీస్ శాఖ కళజాత ఆధ్వర్యంలో సైబర్ నేరాలు, రోడ్డు ప్రమాదాలు,మూఢనమ్మకాలపై ప్రజలకు అవగాహన సదస్సు నిర్వహించారు.ఈ సందర్భంగా ఏఎస్సై శంకర్ రావు మాట్లాడుతూ శాంతిభద్రతల పరిరక్షణకు ప్రజలు పోలీసులకు సహకరించాలని,సైబర్‌నేరాలపై ప్రజలు జాగ్రత్తగా ఉండాలని, రోడ్డు ప్రమాదాల నివారణకు ప్రతి ఒక్కరూ ట్రాఫీక్ నిబంధనలు పాటించాలని,మూఢనమ్మకాలు పై అవగాహన కలిగి ఉండాలని కోరారు. ఈ కార్యక్రమంలో తాజామాజీ సర్పంచ్ ముక్కిస తిరుపతి రెడ్డి, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు ముక్కిస రత్నాకర్ రెడ్డి,ఏఎంసి వైస్ చైర్మన్ చిలివేరు శ్రీనివాస్ రెడ్డి,మాజీ ఏఎంసి వైస్ చైర్మన్ ముక్కిస తిరుపతి రెడ్డి,పోలీస్ సిబ్బంది, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

# ప్రజా సమస్యలకు శాశ్వత పరిష్కారం చూపేది జర్నలిజం

## ప్రజా సంక్షేమ పథకాలను జర్నలిస్టులు ప్రజలకు చెరవేయాలి

## జర్నలిస్టు రాసే ప్రతి వార్త పేద ప్రజలకు ఉపయోగపడేలా ఉండాలి

## మెదక్ ఎంపీ రఘునందన్‌రావు







**ప్రజాభూమి ప్రతినిధి, మెదక్ :**
మెదక్ జిల్లా కలెక్టరేట్ సమావేశ మందిరంలో శుక్రవారం జర్నలిస్టులకు ప్రెస్ ఇన్ఫర్మేషన్ బ్యూరో ఆధ్వర్యంలో 'వార్తలప్' వర్క్ షాప్ కార్యక్రమాన్ని నిర్వహించారు. వర్తలప్ కార్యక్రమాన్ని పవర్ పాయింట్ ప్రజెంటేషన్ లో వివరించారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా మెదక్ ఎంపీ రఘునందన్ రావు, జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ ముఖ్య అతిథిలుగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎంపీ రఘునందన్ రావు మాట్లాడుతూ జర్నలిస్టులు ప్రజా సమస్యలకు శాశ్వత పరిష్కారం చూపేలా వార్తలు ప్రచురించాలన్నారు. విలువలతో కూడిన జర్నలిజం సమాజానికి మేలు చేస్తుందన్నారు. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల సంక్షేమ పథకాలను ప్రజలకు చేరవేయడంలో జర్నలిస్టులు ప్రముఖ పాత్ర వహిస్తున్నారని, జర్నలిస్టులు రాసే ప్రతి వార్త పేద వాళ్లకు ఉపయోగకరంగా ఉండేలా అట్టడుగు వర్గాల వారి అభ్యున్నతికి ఉపయోగపడాలని పిలుపునిచ్చారు. గ్రామాల్లో ఏర్పడిన సంతల్లో మండల కేంద్రాల్లో మరుగుదొడ్ల నిర్మాణం జరగాలన్నారు. గ్రామీణ ప్రాంతాల నుంచి మండల కేంద్రాలకు అవసరాల నిమిత్తం వచ్చే విద్యార్థినిలు మహిళల కు మరుగుదొడ్లు లేక అవస్థలు పడుతున్నారని ఇలాంటి వాటిపై వార్తలు రాసి సమాజానికి జర్నలిస్టులు మేలు చేయాలని కోరారు. జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ మాట్లాడుతూ జర్నలిజం చాలా పవిత్రమైందని, నిజమైన వార్తలు ప్రచురించాలని, సమాజంలో ఉన్న వివక్ష, మూఢనమ్మకాలు సామాజిక బహిష్కరణ ఎస్సీ ఎస్టీ అట్రాసిటీ చట్టాలపై ప్రజలకు అవగాహన కల్పించేలా వార్తలు రాయాలని ప్రజలను చైతన్య పరచాలన్నారు. కార్యక్రమంలో డిప్యూటీ డైరెక్టర్ మానస్ కృష్ణ కాంత్, శివ చరణ్‌రెడ్డి, సుధాకర్‌రెడ్డి, డీపీఆర్వో రామచంద్ర రాజు, బాబురావు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



## సీపీఐ మహాసభలను విజయవంతం చేయాలి

**ప్రజాభూమి ప్రతినిధి, తూప్రాన్ :**
నవంబర్ 2, 3 తేదీల్లో తూప్రాన్ పట్టణంలో నిర్వహించనున్న సీపీఐ(ఎం) మెదక్ జిల్లా 15వ మహాసభలను విజయవంతం చేయాలనీ సీపీఐ (ఎం) జిల్లా కార్యదర్శి మల్లేష్ పిలుపునిచ్చారు. శుక్రవారం ఆయన తూప్రాన్‌లోని లింగారెడ్డి గార్డెన్‌లో జరిగిన ముఖ్య కార్యకర్తల సమావేశానికి హాజరై మాట్లాడారు. మెదక్ జిల్లాలో కార్మికుల, రైతులు, పేదలు, కూలీలు, మహిళలు, దళితులు ఎదుర్కొంటున్న అనేక సమస్యల పైన సీపీఐ(ఎం) పోరాటం చేస్తుందన్నారు. జిల్లాలో కార్మికులకు కనీస వేతనాలు చట్టపరమైన హక్కులు కల్పించాలన్నారు. ప్రమాదాల్లో గాయపడిన కార్మికులకు అండగా నిలబడి పోరాటం చేస్తున్నమన్నారు. ఈ మహాసభలకు రాష్ట్ర, జిల్లా నాయకులు ప్రతినిధులు హాజరవుతారన్నారు. కార్యక్రమంలో మహేందర్‌రెడ్డి, సంతోష్, ప్రవీణ్ తదితరులు పాల్గొన్నారు.

## తూప్రాన్‌లో పర్యటించిన ట్రైని సివిల్ సర్వీస్ ఆఫీసర్లు



**ప్రజాభూమి ప్రతినిధి, తూప్రాన్:**
మెదక్ జిల్లా తూప్రాన్ మున్సిపల్ పట్టణ కేంద్రంలో శుక్రవారం సివిల్ సర్వీస్ ఆఫీసర్లు పర్యటించారు. గత మూడు రోజులుగా తూప్రాన్ మండలం మల్కాపూర్‌లో పర్యటించారు. నేటి నుండి నాలుగు రోజుల పాటు మున్సిపాలిటీలో పర్యటించి పలు విషయాల పై అవగాహన పెంచుకొనున్నానన్నట్లు తెలిపారు. ఈ సందర్భంగా వారు గవర్నమెంట్ హాస్పిటల్‌లో ప్రజలకు అందిస్తున్న వైద్య సేవలను గురించి సూపరిండెంట్ అమర్సింగ్‌ను అడిగి తెలుసుకున్నారు. అనంతరం మున్సిపాలిటీలో చెత్త సేకరణ, శానిటేషన్, నూతనంగా నిర్మిస్తున్న డంపింగ్ యార్డును పరిశీలించారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల నుండి ప్రజలకు అందుతున్న సంక్షేమ పథకాల గురించి మున్సిపల్ కమిషనర్‌ను అడిగి తెలుసుకున్నారు. కార్యక్రమంలో మున్సిపల్ చైర్‌పర్సన్ మామిళ్ల జ్యోతి కృష్ణ, వైస్ చైర్మన్ నందాల శ్రీనివాస్, కౌన్సిలర్ భగవాన్‌రెడ్డి, నాయకులు రవిగుప్తా, మేనేజర్ రఘువరన్ తదితరులు పాల్గొన్నారు.

## పశు వైద్యాధికారులు సమయపాలన పాటించాలి

### జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్



**ప్రజాభూమి ప్రతినిధి, మెదక్:**
మెదక్ మండలం మాచవరం గ్రామం లో ఉన్న పశు వైద్యశాలను, మెదక్ జిల్లా గ్రంథాలయాన్ని జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. వ్యాక్సిన్ నిల్వ గది ని, పశు వైద్య శాల పరిసరాలను పరిశీలించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ వైద్యులు సమయపాలన పాటించాలని, పశువులకు సమయానికి వ్యాక్సిన్ వేయాలని, పశువుల కి ఎలాంటి వ్యాధులు రాకుండా ముందస్తు జాగ్రత్తలు తీసుకొని, రైతులకు అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలన్నారు. జిల్లా గ్రంథాలయం ను పరిశీలించారు. గ్రంథాలయం లోని పరిసరాలను, మరుగు దొడ్లను పరిశీలించారు. గ్రంథాలయంలో ఇంటర్నెట్‌ను ఏర్పాటు చేయాలన్నారు. నూతన పుస్తకాలు అందుబాటులోకి తేవాలని అధికారులను ఆదేశించారు. గ్రంథాలయాలు విజ్ఞాన బండగరాలన్నారు. గ్రంథాలయాన్ని ఉపయోగించుకొని విద్యార్థులు ఉన్నతమైన శిఖరాలను అధిరోహించలని కోరారు. ఈ కార్యక్రమంలో పశు వైద్యాధికారి డాక్టర్ లక్ష్మణ్, జిల్లా గ్రంథాలయ అధికారులు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



## తెలంగాణ బయో సైన్స్ ఫోరం జిల్లా నూతన కమిటీ ఎన్నిక

**ప్రజాభూమి ప్రతినిధి, మెదక్ :**
మెదక్ జిల్లా కేంద్రం లో ప్రభుత్వ బాలుర ఉన్నత పాఠశాలలో గురువారం జిల్లా జీవశాస్త్ర ఉపాధ్యాయుల సమావేశం జరిగింది. ఈ సమావేశంలో బయోసైన్స్ ఫోరం జిల్లా అధ్యక్షులుగా దొంతి ప్రసన్న కుమార్, ప్రధాన కార్యదర్శిగా మెరుగు నరేందర్, కోశాధికారిగా సతెల్లి రమణ ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా జీవశాస్త్రం నుంచి గెజిటెడ్ ప్రధానోపాధ్యాయులుగా పదోన్నతి పొందిన, ఇటీవల మండల విద్యాధికారిగా బాధ్యతలు చేపట్టిన ప్రతాప్ రెడ్డి, రామ కిషన్, సురేందర్ గౌడ్, మాలతీ దేవి విచ్చేశారు. అనంతరం నూతనంగా ఏర్పడిన కమిటీ శాలువా లతో సన్మానించారు. అదేవిధంగా ఇటీవల జిల్లా ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు పొందిన చంద్రశేఖర్, ఇప్పటి వరకు జిల్లా లో జూవలజీ పిజిటి గా పని చేసి రిసోర్స్ పర్సన్ గా సేవలందించి బదిలీపై సిద్దిపేట జిల్లా కి వెళ్లిన చంద్రిక దేవి, జీవశాస్త్ర ఉపాధ్యాయులు గా పదోన్నతి పొందిన ఉపాధ్యాయులకు, 2024 ద్వారా నూతనంగా విధుల్లో చేరిన జీవ శాస్త్రోపాధ్యాయులకు ఫోరమ్ తరపున సన్మానం చేశారు. ఈ సందర్భంగా ఎన్నికైన నూతన అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు మాట్లాడుతూ జీవశాస్త్ర సంబంధిత అంశాలలో, పరీక్ష విధానంలో మార్పు, సబ్జెక్ట్ శిక్షణ, సైన్స్ టాలెంట్ టెస్ట్ నిర్వహణ గూర్చి అధికారుల, సహకారంతో విద్యార్థుల అభివృద్ధి కి బయో సైన్స్ ఉపాధ్యాయులు కృషి చేయాలనీ కోరారు. ఈ కార్యక్రమంలో అశోక్, నాగరాజు, మల్లేశం, రవి, లింగ ప్రసాద్, శశి కుమార్ రెడ్డి, రమేష్, వేణు గోపాల్, అరుణ, ప్రశాంతి తదితరులు పాల్గొన్నారు.

## ఉత్తమ ఉద్యోగులకు బహుమతులు అందజేత

**ప్రజాభూమి ప్రతినిధి, మెదక్ :**
మెదక్ జిల్లా కేంద్రంలో ఆర్టీసీ డిపోను శుక్రవారం ఆర్ఎం ప్రభులత సందర్శించారు. డిపో గ్యారేజీలో ఏర్పాటు చేసిన ఉత్తమ ఉద్యోగుల అభినందన సభలో ఆమె ముఖ్యతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఉత్తమ ప్రతిభ కనబరిచిన డ్రైవర్స్, కండక్టర్స్, సుపర్వేజర్స్, ఇతర సిబ్బందికి డీఎం సురేఖతో కలిసి ప్రశంసా పత్రం నగదు పురస్కారం అందజేశారు. ఈ సందర్భంగా అర్టీసీ ఆర్ఎం ప్రభు లత మాట్లాడుతూ ప్రయాణికుల మెరుగైన సేవాలు అందించడమే లక్ష్యంగా పనిచేస్తామన్నారు. అనంతరం ఆర్టీసీ డీలక్స్ బస్ లల్లో ప్రయాణించిన మహిళా ప్రయాణికులను ముగ్గురిని ఎన్నిక చేసి వారికి బహుమతులను అందజేశారు. ఈ కార్యక్రమంలో డిపో అసిస్టెంట్స్ మేనేజర్ వీర బాబు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## ఎలిమెంటల్ పరిశ్రమలో భారీ అగ్నిప్రమాదం

**ప్రజాభూమి ప్రతినిధి, చిన్న శంకరంపేట:**
చిన్న శంకరంపేట మండల కేంద్రంలోని ఎలిమెంటల్ పరిశ్రమలో ప్రమాదవశాత్తు విద్యుత్ షార్ట్ సర్క్యూట్‌తో కంపెనీ గోదాంలో ఒక్కసారిగా మంటలు పెద్దగా చెలరేగాయి. పరిశ్రమలో మంటలు ఎగిసిపడడంతో కార్మికులు భయాందోళనకుగురై పరుగులు తీశారు. అగ్నిప్రమాదంలో ఎలాంటి ప్రాణనష్టం జరగకపోవడంతో ఊపిరి పీల్చుకున్నారు. పరిశ్రమలో భారీ అగ్నిప్రమాదం జరగడంతో పెద్ద ఎత్తున నష్టం జరిగినట్లు కంపెనీ యాజమాన్యం తెలిపారు. రామాయంపేట మెదక్ నుండి అగ్నిమాపక సిబ్బంది సంఘటన స్థలానికి చేరుకొని ఫైర్ ఇంజన్ల ద్వారా మంటలను ఆర్పేశారు. కంపెనీ యాజమాని జై కిసాన్ మాట్లాడుతూ విద్యుత్ షార్ట్ సర్క్యూట్‌తో మంటలు రావడం జరిగిందని, ఒక్కసారిగా మంటలు రావడంతో పరిశ్రమకు సంబంధించిన ప్యాకింగ్ కాటన్లతో పాటు ఇతర వస్తువులు పూర్తిగా కాలిపోయాయని, దీంతో సుమారు 90 నుండి 95 లక్షల వరకు భారీ ఆస్తి నష్టం జరిగినట్లు ఆయన తెలిపారు.

## కొనుగోలు కేంద్రాలు ప్రారంభం

**ప్రజాభూమి ప్రతినిధి, చిన్న శంకరంపేట:**
రైతులు దళారులను నమ్మి మోసపోవద్దని ప్రభుత్వం ఏర్పాటు చేసిన కొనుగోలు కేంద్రాల్లోనే ధాన్యం విక్రయించుకోవాలని మడూర్ సొసైటీ సీఈవో కృష్ణ తెలిపారు. చిన్న శంకరంపేట మండలంలోని మడూర్ సొసైటీ ఆధ్వర్యంలో ఎస్ కొండాపూర్, మాందాపూర్, గజగట్లపల్లి, మడూర్, మిర్జాపల్లి, గ్రామాలలో ధాన్యం కొనుగోలు కేంద్రాలను ప్రారంభించారు. అనంతరం సీఈవో కృష్ణ మాట్లాడుతూ ఐదు గ్రామాలలో నేడు ధాన్యం కొనుగోలు కేంద్రాలను ప్రారంభించడం జరిగిందన్నారు. రైతులు దళారులను నమ్మి మోసపోవద్దని ప్రభుత్వం ఏర్పాటు చేసిన కొనుగోలు కేంద్రాల్లోనే ధాన్యాన్ని విక్రయించుకోవాలన్నారు. కార్యక్రమంలో సొసైటీ చైర్మన్ శ్రీనివాస్‌రెడ్డి, వైస్ చైర్మన్ యాదగిరి, సీఈవో కృష్ణ, సొసైటీ డైరెక్టర్లు పాల్గొన్నారు.



# అమరవీరుల కుటుంబాలకు అండగా ఉందాం





## జిల్లా ఎస్పీ నారాయణరెడ్డి

## అమరవీరుల సంస్మరణ వారోత్సవాలో భాగంగా సైకిల్ ర్యాలీ, 3కె రన్

**ప్రజాభూమి ప్రతినిధి, వికారాబాద్ :**

పోలీస్ అమరవీరుల సంస్మరణ వారోత్సవాల్లో భాగంగా శుక్రవారం జిల్లా ఎస్పీ నారాయణరెడ్డి ఆధ్వర్యంలో వికారాబాద్ పట్టణంలోని అనంతగిరి చెక్ పోస్ట్ పాయింట్ నుండి హరిత రిసోర్ట్స్ వరకు సైకిల్ ర్యాలీ, 3కె రన్ నిర్వహించారు. ఈ సైకిల్ ర్యాలీ, 3కె రన్‌లను జిల్లా ఎస్పీ జెండా ఊపి ప్రారంభించారు. అనంతరం ఎస్పీ మాట్లాడుతూ పోలీస్ అమరవీరుల త్యాగాలను గుర్తుచేసుకుంటూ సైకిల్ ర్యాలీ, 3కె రన్‌లు నిర్వహించామన్నారు. ప్రతి సంవత్సరం దేశ అంతర్గత భద్రత కాపాడుతూ వీరమరణం పొందిన పోలీస్ అమరవీరులకు నివాళులర్పిస్తున్నామన్నారు. అసాంఘిక శక్తులతో పోరాడుతూ చనిపోయిన అమరవీరుల కుటుంబ సభ్యులకు మనం అందరం అండగా ఉందామన్నారు. పోలీస్ అమరవీరులను స్మరించుకుంటూ వారిని గౌరవించుకుందామన్నారు. ర్యాలీలో పాల్గొన్న ప్రతి ఒక్కరికీ పేరు పేరున అభినందనలు తెలిపారు. ఈ ర్యాలీలో జిల్లా అదనపు ఎస్పీలు రవీందర్‌రెడ్డి, మురళీధర్, వికారాబాద్ డీఎస్పీ శ్రీనివాస్‌రెడ్డి, ఏఆర్ డీఎస్పీ వీరేశ్, ఇన్‌స్పెక్టర్‌లు, సర్కిల్ ఇన్‌స్పెక్టర్‌లు, యువత, విద్యార్థులు, వాకర్స్ అసోసియేషన్ సభ్యులు, పోలీస్ అధికారులు, సిబ్బంది, శిక్షణ పోలీస్ కానిస్టేబుల్‌స్‌లు తదితరులు పాల్గొన్నారు.

## రక్తదానంపై అపోహలు వద్దు..



పోలీస్ అమరవీరుల సంస్మరణ వారోత్సవాల్లో భాగంగా జిల్లా ఎస్పీ నారాయణరెడ్డి ఆధ్వర్యంలో జిల్లా శిక్షణ కేంద్రంలో రక్తదాన శిబిరాన్ని ఏర్పాటు చేశారు. ఈ రక్తదాన కార్యక్రమంలో పోలీసులతో పాటు జిల్లాలోని వివిధ గ్రామాల నుండి వచ్చిన యువకులు, శిక్షణ పోలీస్ కానిస్టేబుల్‌స్‌లు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ పోలీస్ అమరవీరులు సమాజం కోసం, దేశం కోసం, రేపటి తరాల మంచి భవిష్యత్తు కోసం సంఘవిద్రోహశక్తులచే పోరాడి ప్రాణత్యాగాలు చేశారన్నారు. వారి త్యాగాలను వెలకట్టలేనివని కొనియాడారు. అమరుల త్యాగ ఫలంగానే దేశం, రాష్ట్ర ప్రజలందరూ శాంతియుతంగా, ప్రశాంతంగా ఉన్నారన్నారు. రక్త దానం చేయడం అనేది ప్రాణాపాయ స్థితిలో ఉన్న వారిపాలిట దేవుళ్ళుగా మారతారన్నారు. రక్తదానం మహాదానమని, రక్తదానంపై అపోహలు వద్దన్నారు. అనంతరం రక్తదానం చేసిన పోలీసులను, యువకులను, విద్యార్థులను ఎస్పీ అభినందించారు. కార్యక్రమంలో అదనపు ఎస్పీ రవీందర్‌రెడ్డి, డీటీసీ ప్రిన్సిపల్ పీవీ మురళీధర్, వికారాబాద్ డీఎస్పీ శ్రీనివాస్‌రెడ్డి, ఏఆర్ డీఎస్పీ వీరేశ్, ఇన్‌స్పెక్టర్‌లు, సర్కిల్ ఇన్‌స్పెక్టర్‌లు, రెడ్ క్రాస్ సొసైటీ నుండి జిల్లా చైర్మన్ సాయిచౌదరి, వైస్ చైర్మన్ డా. సత్యనారాయణగౌడ్, ట్రెజరీయర్ జీడీ నాయుడు, రెడ్ క్రాస్ సొసైటీ సభ్యులు, యువకులు తదితరులు పాల్గొన్నారు.



## పోలీస్ అమరవీరుడి భార్యకు సన్మానం

**ప్రజాభూమి ప్రతినిధి, పటాన్‌చెరు :**

సంగారెడ్డి జిల్లా పటాన్‌చెరు పోలీస్ స్టేషన్‌లో పోలీస్ అమరవీరుల స్మారక దినోత్సవం వారోత్సవాలు నిర్వహించారు. సిర్గాపూర్ పోలీస్ స్టేషన్‌ను ముట్టడించిన సమయంలో అసువులు బాసిన అమర పోలీస్ వీరుడైన జంగయ్యను స్మృతి చేసుకుంటూ అతడి భార్యను శుక్రవారం ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో సీఐ, ఇన్‌స్పెక్టర్ ప్రవీణ్‌రెడ్డి, పోలీస్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## కొండాపూర్ అంగన్వాడీ సెంటర్ లో శుక్రవారం సభ



**ప్రజాభూమి ప్రతినిధి,చిగురుమామిడి:**

కరీంనగర్ జిల్లా చిగురుమామిడి మండలం కొండాపూర్ అంగన్వాడీ సెంటర్ లో శుక్రవారం సభ నిర్వహించారు.గర్భిణీ స్త్రీ ఐరన్ కాల్షియం ప్రోటీన్ కార్బోహైడ్రేట్స్ ఉన్న ఆహారం అంగన్వాడి సెంటర్ లో అందిస్తున్నామని,గర్భిణీ స్త్రీలు బాలింతలు అంగన్వాడి సెంటర్ కి వచ్చి ఆహారం తినాలన్నారు.సరైన పోషక ఆహారం తీసుకోవాలని,అప్పుడే పుట్టిన బిడ్డ ఆరోగ్య వంతమైన బిడ్డను, కంటోంది అని, సూపర్వైజర్ రమాదేవి వివరించారు,ఇందులో భాగంగా,0నుండి 18సంవత్సరాల లోపు పిల్లలు,తల్లి గాని తండ్రి గానికోల్పోయిన పిల్లలు, పిల్లల సమస్యలు గానీ,తల్లుల సమస్యలు గానీ,1098పిల్లల హెల్ప్ లైన్,181మహిళల వెల్పలేను వివరించారు.ఈ కార్యక్రమంలో గ్రామ ప్రత్యేక అధికారి నిరంజన్,స్కూలు హెచ్ఎం,ఏఎన్ ఎం,అంగన్వాడీ టీచర్ శారదా,ఆశ,తల్లులు పాల్గొన్నారు.

## గొర్రె పొట్టేళ్ల దొంగలు రిమాండ్

**ప్రజాభూమి ప్రతినిధి, దౌల్తాబాద్ :**

గొర్రె పొటెల్ చోరీకి పాల్పడిన నిందితులను అరెస్ట్ చేసి రిమాండ్‌కు తరలించామని దౌల్తాబాద్ ఎస్ఐ శ్రీరామ్ ప్రేమ్‌దీప్ అన్నారు. శుక్రవారం దౌల్తాబాద్ మండల కేంద్రం పోలీస్ స్టేషన్‌లో విలేకరుల సమావేశం నిర్వహించి వివరాలు వెల్లడించారు. దౌల్తాబాద్ మండల పరిధిలోని గొడుగుపల్లి గ్రామానికి చెందిన మంత్రి శ్రీనివాస్ అనే గొర్రెల కాపరి ప్రతిరోజు తన గొర్రెలను మేపుకొని సబ్ స్టేషన్ పక్కనే ఉన్న గొర్లకొట్టంలో ప్రతిరోజు మాదిరిగానే ఈనెల 23 రాత్రి గొర్ల కొట్టంలో గొర్రెలను ఉంచారు. మరుసటి రోజున 24న ప్రతిరోజు మాదిరిగానే తన గొర్రెలను చూసేసరికి వాటిలో గొర్రె పొట్టేలు కనిపించకపోవడంతో తోటి గొర్రెల కాపరని అడిగి తెలుసుకున్నారు. అయినప్పటికీ గొర్రె పొట్టేలు ఆచూకీ లభించకపోవడంతో పోలీస్ స్టేషన్‌లో శ్రీనివాస్ ఫిర్యాదు చేశారు. కేసు నమోదు చేసుకున్న పోలీసులు దర్యాప్తు ప్రారంభించారు. శుక్రవారం గజ్వేల్ రామాయంపేట రోడ్డు మార్గంలో వాహనాలు తనిఖీ నిర్వహిస్తుండగా ద్విచక్ర వాహనంపై ఇద్దరు వ్యక్తులు గొర్రె పొట్టేలును మధ్యలో పెట్టుకొని రామాయంపేట వైపు వెళ్తున్నారు. వారిని ఆపి విచారించగా నేరం ఒప్పుకున్నారు. దీంతో కేసు నమోదు చేసి రిమాండ్‌కు తరలించినట్లు తెలిపారు.

## ఘనంగా సురేందర్ జన్మదిన వేడుకలు



**ప్రజాభూమి ప్రతినిధి, మేడ్చల్:**

గౌడవెల్లి మాజీ సర్పంచ్, రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు గరిసెల సురేందర్ ముదిరాజ్ జన్మదిన వేడుకలు గౌడవెల్లిలోని ఆయన్ ఫాంహౌస్‌లో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ మేడ్చల్ జిల్లా అధ్యక్షులు సింగిరెడ్డి హరివర్ధన్ రెడ్డి, మేడ్చల్ నియోజకవర్గ ఇన్‌చార్జి తోటకూర వజ్రేశ్ యాదవ్, రాష్ట్ర నాయకులు నక్క ప్రభాకర్ గౌడ్, గుండ్ల పోచంపల్లి మున్సిపల్ అధ్యక్షులు సాయిపేట శ్రీనివాస్, జిల్లా ఓబీసీ సెల్ అధ్యక్షులు గువ్వ రవి ముదిరాజ్, ఐఎన్‌టీయూసీ జిల్లా అధ్యక్షులు కావేరి శేఖర్, మేడ్చల్ మార్కెట్ కమిటీ చైర్మన్ బొమ్మలపల్లి నరసింహులు యాదవ్‌లు హాజరై సురేందర్ ముదిరాజ్ శాలువలతో సత్కరించి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. కార్యక్రమంలో మేడ్చల్ నియోజకవర్గం బి బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు వేముల మహేష్, మేడ్చల్ మండల కాంగ్రెస్ అధ్యక్షులు గోమారం రమణారెడ్డి, ఘట్‌కేసర్ మండల కాంగ్రెస్ అధ్యక్షులు కర్రె రాజేష్, గుండ్లపోచంపల్లి మున్సిపల్ కాంగ్రెస్ అధ్యక్షులు సాయిపేట్ శ్రీనివాస్, యాదవ్, పీర్జాదిగూడ మున్సిపల్ కార్పొరేషన్ కాంగ్రెస్ అధ్యక్షులు తుంగతుర్తి రవి, తూంకుంట మున్సిపల్ కాంగ్రెస్ అధ్యక్షులు భీమిడి జైపాల్‌రెడ్డి, రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ కోఆర్డినేటర్ రొయ్యపల్లి మల్లేశగౌడ్, కౌన్సిలర్ చాపరాజు, మాజీ సర్పంచ్లు బద్దం గోపాల్‌రెడ్డి, బాల్‌నరసింహ, మండల మాజీ అధ్యక్షుడు వర్ధారెడ్డి, మాజీ ఎంపీటీసీ అరుణ్‌కుమార్, మాజీ ఉప సర్పంచ్ రమేష్, నాయకులు నర్సింహారెడ్డి, ప్రకాష్‌రెడ్డి, జీనత్‌రెడ్డి, మల్లేష్, వినోద్, రఘుపతిరెడ్డి, మురళీ, శ్రీనివాస్ యాదవ్, అమరేందర్, మహేందర్, కార్తీక్ రెడ్డి, రవితేజ, రంజిత్, పవన్ పాల్గొన్నారు.

## కొనుగోలు కేంద్రాలను సద్వినియోగం చేసుకోవాలి



**ప్రజాభూమి ప్రతినిధి, దౌల్తాబాద్ :**

రైతులు ప్రభుత్వం ఏర్పాటు చేస్తున్న ధాన్యం కొనుగోలు కేంద్రాలలోనే ధాన్యం విక్రయించాలని దళారులను నమ్మి మోసపోవద్దని దౌల్తాబాద్ ఐకేపీ ఏపీఎం యాదగిరి అన్నారు. శుక్రవారం దౌల్తాబాద్ మండలం తిరుమలపూర్ గ్రామంలో ధాన్యం కొనుగోలు కేంద్రం ప్రారంభించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ వారు రైతులు పండించిన ధాన్యానికి గిట్టుబాటు ధర కల్పించడమే లక్ష్యంగా ప్రభుత్వం ధాన్యం కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేస్తుందన్నారు. కావున రైతులు దళారుల నమ్మి మోసపోకుండా ధాన్యం కొనుగోలు కేంద్రాలను సద్వినియోగం చేసుకోవాలని పిలుపునిచ్చారు. ప్రభుత్వ నిబంధనల మేరకు ధాన్యంలో నాణ్యత ప్రమాణాలు పాటించి ప్రభుత్వం కల్పిస్తున్న మద్దతు ధరను పొందాలని సూచించారు. ఐకేపీ కేంద్రాలను రైతులకు అవసరమైన కనీస వసతులను సమకూర్చుకోవాలని ఈ సందర్భంగా ఆయన సీఎలకు సూచించారు. అకాల వర్షాలు కురుస్తున్న కారణంగా రైతులు అప్రమత్తంగా ఉండి ధాన్యం తడవకుండా జాగ్రత్తలు తీసుకోవాలని కోరారు. కార్యక్రమంలో దౌల్తాబాద్ ఎంపీటీసీల ఫోరం మాజీ అధ్యక్షులు బండారు దేవేందర్, మాజీ సర్పంచ్ యాదవరెడ్డి, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు పడాల రాములు, బీజేపీ మండల అధ్యక్షులు భూపాల్‌రెడ్డి, ఏఈవో సుధా, పంచాయతీ కార్యదర్శి నరేష్, లాలు, మల్లేశం,ఆంజనేయులు, వీవోఏ లక్ష్మీ తదితరులు పాల్గొన్నారు.

## డిప్యూటీ మేయర్ శ్రీలతశోభన్‌రెడ్డికి ఘన స్వాగతం



**ప్రజాభూమి ప్రతినిధి, మేడ్చల్:**

తెలంగాణ రాష్ట్ర ప్రత్యేక బృందం మూసీ నది పునరుజ్జీవం ప్రాజెక్టును వేగవంతం చేయడంలో భాగంగా, సౌత్ కొరియా సియోల్ నగరంలోని నదుల నిర్వహణ విధానాలను అధ్యయనం చేసి తెలంగాణకు తిరిగి వచ్చిన జీహెచ్ఎంసీ డిప్యూటీ మేయర్ మోతే శ్రీలతశోభన్‌రెడ్డికి రాజీవ్‌గాంధీ అంతర్జాతీయ విమానాశ్రయంలో మేడ్చల్ మున్సిపల్ కాంగ్రెస్ నాయకులు సన్నీకుమార్ ఘనంగా స్వాగతం పలికారు. కార్యక్రమంలో శ్రీనివాస్‌రెడ్డి, దీపక్‌తో పాటు పాల్గొన్నారు.

## ఏఎన్ఎంలకు వేతనాలు చెల్లించండి

### గిరిజన సంక్షేమ సంఘం వికారాబాద్ జిల్లా అధ్యక్షులు రాథోడ్ శ్రీనివాస్ నాయక్



**ప్రజాభూమి ప్రతినిధి, వికారాబాద్ :**

గిరిజన సంక్షేమ శాఖలో పనిచేస్తున్న ఏఎన్ఎంలకు వేతనాలు తక్షణమే చెల్లించాలని, లేకపోతే ఉద్యమాన్ని ఉధృతం చేస్తామని గిరిజన సంక్షేమ సంఘం వికారాబాద్ జిల్లా అధ్యక్షులు రాథోడ్ శ్రీనివాస్ నాయక్ తెలిపారు. పది నెలలుగా పండింగ్లో ఉన్న వీరి వేతనాలను వెంటనే చెల్లించాలని కోరుతూ శుక్రవారం వికారాబాద్ జిల్లా కలెక్టర్ కార్యాలయంలో జిల్లా డీఎవోను కలిసి వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా వికారాబాద్ జిల్లా గిరిజన సంక్షేమ సంఘం అధ్యక్షులు రాథోడ్ శ్రీనివాస్ నాయక్ మాట్లాడుతూ గిరిజన సంక్షేమ శాఖలో పనిచేస్తున్న ఏఎన్ఎంలకు గత పది నెలలుగా వేతనాలు రాకపోవడంతో తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారన్నారు. ఒక్కొక్కరికి రూ.227,000 రావాలని, నిరుపేద కుటుంబాలకు ప్రభుత్వం పది నెలలుగా వేతనాలు చెల్లించకపోవడం బాధాకరమన్నారు. నెలకురూ.22,750 వచ్చే నెలసరి వేతనాలపైనే జీవనాధారం ఉందని, త్వరలోనే వారికి పది నెలల వేతనాలు చెల్లించాలని ఏజెన్సీ తరపు నుండి ఆర్డర్ కాపీలు ఇవ్వాలని లేకపోతే జిల్లా మొత్తంలో ధర్నాలు రాస్తారోకోలు నిర్వహిస్తామన్నారు. కార్యక్రమంలో జిల్లా కార్యవర్గ సభ్యులు అంబర్ సింగ్ నాయక్, ఏఎన్ఎంలు చిన్నమ్మ, సత్తిభాయి, అనిత, ప్రమీల, సంతోష, లక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

## రోడ్డు ప్రమాదంలో యువకుడు మృతి

**ప్రజాభూమి ప్రతినిధి, శామీర్‌పేట :**

రోడ్డు ప్రమాదంలో ఓ యువకుడు మృతి చెందగా మరో యువకుడికి గాయాలైన సంఘటన శామీర్‌పేట పోలీస్ స్టేషన్ పరిధిలో చోటుచేసుకుంది. పోలీసుల కథనం ప్రకారం షేక్ సక్లిన్ (22), అతని మిత్రుడు మహమ్మద్ ఫర్హాన్‌లు గురువారం రాత్రి కరీంనగర్ కార్ఖానా గడ్డ నుంచి మెహదీపట్నంకు బయలుదేరారు. మార్గమధ్యంలోని శామీర్‌పేట రాజీవ్ రహదారిపై షేక్ సక్లిన్ అతివేగంగా వాహనం నడుపుతూ ఆర్టీసీ బస్సును ఓవర్టేక్ చేస్తూ బండి అదుపుతప్పి డివైడర్‌ను ఢీ కొట్టి బస్సు వెనక టైర్ కింద పడి అక్కడికక్కడే మృతి చెందాడు. వాహనం వెనక కూర్చున్న ఫర్హాన్‌కి తీవ్ర గాయాలయ్యాయి. విషయం తెలుసుకున్న శామీర్‌పేట పోలీసులు ఘటనా స్థలానికి చేరుకుని కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేపట్టారు.



## నిజాన్ని భయపెట్టొచ్చు.. ఓడించలేము

గోద్రా రైలు దుర్ఘటన అనుకోకుండా జరిగింది కాదని, దాని వెనక ప్రపంచానికి తెలియని ఎన్నో రహస్యాలున్నాయని అంటున్నాడు బాలీవుడ్ కథానాయకుడు విక్రాంత్ మాస్సే. మరి ఆ రహస్యాలేంటో తెలుసుకోవాలంటే 'ది సబర్మతీ రిపోర్ట్' చూడాల్సిందే. ఆయన, రాశీ ఖన్నా ప్రధాన పాత్రల్లో నటిస్తున్న చిత్రమిది. రంజన్ చందేల్ తెరకెక్కిస్తున్నారు. రిధి డోగ్రా కీలక పాత్ర పోషిస్తుంది. తాజాగా ఈ సినిమా టీజర్‌ను సామాజిక మాధ్యమాల వేదికగా విడుదల చేసింది చిత్రబృందం. "దేశ చరిత్రను మార్చిన సంఘటన.. భవిష్యత్తును మార్చిన పరిణామాలు. సత్యాన్ని గగ్గోలు పెట్టిస్తూ భయపెట్టొచ్చు. కానీ.. ఓడించలేము" అని వ్యాఖ్యల్ని జోడించింది. ఇందులో నిజాల్ని బయటపెట్టేందుకు ప్రయత్నిస్తున్న పాత్రికేయులుగా రాశి, విక్రాంత్ కనిపిస్తూ ప్రేక్షకులను ఆకట్టుకుంటున్నారు. 2002 ఫిబ్రవరి 27న జరిగిన ఈ ఘటనలో 59 మంది ప్రాణాలు కోల్పోయారు. ఈ దహన కాండ ఆధారంగానే దీన్ని తీర్చిదిద్దుతున్నారు. శోభా కపూర్, ఏక్తా కపూర్ నిర్మిస్తున్న ఈ చిత్రం వచ్చే నెల 15న విడుదల కానుంది.


## కిశోర్ కుమార్ బయోపిక్‌లో ఆమిర్?

'లాల్‌సింగ్ చద్దా' పరాజయం తర్వాత సినిమాల ఎంపికలో ఆచితూచి అడుగులేస్తున్నారు బాలీవుడ్ అగ్రకథానాయకుడు ఆమిర్ ఖాన్. ప్రస్తుతం 'సితారే జమీన్ పర్'తో బిజీగా ఉన్న ఆయన ఇప్పుడు మరో ప్రాజెక్టుకు పచ్చజెండా ఊపినట్లు తెలుస్తోంది. దివంగత గాయకుడు, నటుడు కిశోర్ కుమార్ బయోపిక్ రానున్నట్లు వార్తలు వస్తోన్న సంగతి తెలిసిందే. ఇప్పుడీ చిత్రంలో ఆమిర్ నటిస్తున్నట్లు సమాచారం. "కిశోర్ కుమార్ బయోపిక్‌గా రాబోతున్న ఈ ప్రాజెక్టు దర్శకుడు అనురాగ్ బసు, నిర్మాత భూషణ్ కుమార్‌లకు చాలా ప్రత్యేకం. కొన్ని రోజులుగా వీరిద్దరితో ఈ చిత్రం గురించి ఆమిర్ ఖాన్ చర్చలు జరుపుతున్నారు. ఆమిర్ సైతం ఇందులో నటించడానికి ఉత్సాహంగా ఉన్నారు. త్వరలో పూర్తి వివరాల్ని అధికారికంగా ప్రకటించనున్నార"ని ఆమిర్ సన్నిహిత వర్గాలు తెలిపాయి.




# నవ్వులు పంచే ఓ ప్రేమకథ





కథానాయకుడిగా, ప్రతినాయకుడిగా భిన్నమైన పాత్రల్లో నటిస్తూ ప్రేక్షకులను అలరిస్తుంటారు విలక్షణ నటుడు ఆర్.మాధవన్. ఇప్పుడాయన ఓ ప్రేమకథా చిత్రంలో నటిస్తున్నట్లు తెలుస్తోంది. ఇందులో ఫాతిమా సనా షేక్ కీలక పాత్ర పోషిస్తున్నట్లు సమాచారం. "ధర్మాటిక్ ఎంటర్ టైన్‌మెంట్ నిర్మిస్తున్న చిత్రమిది. ఓ యువకుడు, వృద్ధుడి మధ్య జరిగే చమత్కారమైన ప్రేమకథగా దీన్ని రూపొందిస్తున్నారు. ఇప్పటి వరకూ తెరపైకి రాని ఈ కథలో మాధవన్ సరసన ఫాతిమా నటిస్తోంది. ఇందులో వీరిద్దరి ప్రేమప్రయాణం నవ్వులు పంచేలా ఉంటుంది. ఈ సినిమా చిత్రీకరణను వచ్చే నెల మొదటి వారంలో ప్రారంభించనున్నారు. త్వరలో ఈ ప్రాజెక్టును అధికారికంగా ప్రకటించడానికి సన్నాహాలు చేస్తున్నార"ని మాధవన్ సన్నిహిత వర్గాలు తెలిపాయి.




## ట్రైలర్‌తోనే మైండ్ బ్లాక్ చేసేసింది

బాలీవుడ్ స్టార్ హీరోయిన్ అలియా భట్ ఇటీవల 'జిగ్రా' మూవీతో ప్రేక్షకుల ముందుకు వచ్చింది. డైరెక్టర్ వాసన్ బాలా తెరకెక్కించిన ఈ సినిమా అక్టోబర్ 11న థియేటర్స్‌లో విడుదలై బ్లాక్ బస్టర్ విజయం అందుకుంది. ఇదిలా ఉంటే.. అలియా భట్ సోషల్ మీడియా వేదికగా ఓ గుడ్ న్యూస్ అనౌన్స్ చేసింది. ఆమె అనే స్టోర్‌ను ప్రారంభించింది. ఫస్ట్ టైమ్ ఎక్స్‌పీరియన్స్ చేయబోతున్నట్లు తెలిపింది. అంతేకాకుండా ఈ స్టోర్‌లో మదర్, బేబీస్‌కి సంబంధించిన వస్తువులు ఉంటాయని అన్నింటికి చూపించింది. "మేము మా మొట్టమొదటి ఎడ్‌ఎమమ్మా స్టోర్‌ని ప్రారంభించామని ప్రకటించడానికి నేను చాలా ఎక్సైట్ అవుతున్నాను. చిన్న ఆన్‌లైన్ కలగా ప్రారంభమైన ఈ మాయా, రంగుల ప్రదేశంగా ఎదిగింది. ఇక్కడ పిల్లలు తల్లిదండ్రులు ఎడ్‌ఎ మమ్మా ప్రపంచాన్ని అన్వేషించవచ్చు. ఈ అద్భుతమైన ప్రయాణంలో భాగమైన ప్రతి ఒక్కరికీ కృతజ్ఞతలు తెలియజేస్తున్నాను. కాబట్టి మాతో కలిసి ఈ కొత్త ఎడ్‌వెంచర్‌లో మునిగిపోండి!. మీ చిన్నారులు ఇష్టపడే మా స్టోర్‌లోని బొమ్మలను తనిఖీ చేయడం మర్చిపోవద్దు" అనే క్యాప్షన్ జత చేసింది. ఇక ఈ పోస్ట్ చూసిన నెటిజన్లు అలియాకు కంగ్రాట్స్ చెబుతున్నారు.



printed& Published &edited by Chandra shekar vippala, from Adhya publications, hyderabad, phone no... 9951121243 (Trial version)